ఆంధ్రజ్యోతి
****
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.110	170	190
సూర్యాపేట	రూ.125	170	200
నల్లగొండ	రూ.125	195	210

ఉష్ణోగ్రత గరిష్టం 31.0 । కనిష్టం 20.0



నల్లగొండలో ఓటేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు

ఎమ్మెల్సీ పోలింగ్ 94.98శాతం

శాసనమండలి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి జిల్లాలో సాయంత్రం 4.30గంటలోపు అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగిసింది. పోలింగ్ ముగిసే సమయానికి ఉమ్మడి జిల్లాలో 94.98శాతం పోలింగ్ నమోదైంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 8,331 ఓటర్లకు 7,913 ఓట్లు పోలయ్యాయి. యాదాద్రి జిల్లాలో 950 ఓట్లు, నల్లగొండ జిల్లాలో 4,433 ఓట్లు, సూర్యాపేట జిల్లాలో 2,530 ఓట్లు పోలయ్యాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

– (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

» మధ్యాహ్నానికి 79శాతం నమోదు » గతలో కంటే పెరిగిన పోలింగ్ శాతం
» 3న కౌంటింగ్‌కు సన్నాహాలు » రెండో ప్రాధాన్య ఓట్లే కీలకమంటున్న విశ్లేషణలు

ఉమ్మడి జిల్లాలో మధ్యాహ్నానికే భారీగా ఓట్లు పోలయ్యాయి. ఉదయం 10గంటలకు ఉమ్మడి జిల్లాలో 18.01శాతం, 12గంటలకు 51.50శాతం ఓట్లు పోలయ్యాయి. మధ్యాహ్నం 2 గంటలకు 79.03 శాతం ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ ముగిసే సమయానికి 94.98శాతం ఓట్లు పోలయ్యాయి. నల్లగొండ జిల్లాలో 94.66 శాతం,సూర్యాపేట జిల్లాలో 94.97శాతం, యాదాద్రిజిల్లాలో 96.54 శాతం ఓట్లు పోలయ్యాయి.

2019 కంటే పెరిగిన పోలింగ్ శాతం

ఉపాధ్యాయ నియోజకవర్గానికి 2019లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 92.66శాతం పోలింగ్ నమోదు కాగా, ఈ ఎన్నికల్లో స్వల్పంగా పెరిగి 94.98శాతం పోలింగ్ నమోదైంది. 2019 లో ఉమ్మడిజిల్లాలో 7,362ఓట్లకు 6,822 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 92.66 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో 8,331 ఓట్లకు 7,913 ఓట్లు పోలయ్యాయి. 94.98శాతం పోలింగ్ నమోదైంది.

పోలింగ్‌ను పరిశీలించిన కలెక్టర్లు, ఎస్పీలు, సంఘాల నేతలు

ఉమ్మడి జిల్లాలో గురువారం ఉదయం 8 గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా, ఉపాధ్యాయ ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ సరళిని, పోలింగ్ తీరును నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టరేట్‌లోని ఎన్నికల కౌంటర్ నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా వరంగల్, ఖమ్మం, సహా అన్ని జిల్లాల్లో పరిస్థితి ని పరిశీలించి సమీక్ష నిర్వహించారు. నల్లగొండ పట్టణంలోని పోలింగ్ ..కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఎస్పీ శరత్‌చంద్రపవార్ సైతం నల్లగొండలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి భద్రతపై పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. అదేవిధంగా పోలింగ్ సరళిని యాదాద్రి, సూర్యాపేట జిల్లాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పరిశీలించారు.

రెండోసారి తలపడుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి, పూల రవీందర్

ఈ ఎన్నికలో పోటాపోటీగా తలపడ్డ నేతల్లో సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్ గత ఎన్నికల్లోనూ తలపడ్డారు. 2019 ఎన్నికల్లో వీరిద్దరే ప్రధాన ప్రత్యర్థులు కూడా. 2013 ఎన్నికల్లో పీఆర్‌టీయూ మద్దతుతో పూల రవీందర్ అప్పటి యూటీఎఫ్ అభ్యర్థి నాగెళ్ల నారాయణపై గెలుపొందారు. 2019 ఎన్నికలకు వచ్చేసరికి పీఆర్‌టీయూ నుంచి మరోసారి పూలరవీందర్ బరిలో నిలవగా, బీఆర్ఎస్ సైతం ఆయనకు అధికారికంగా మద్దతు ప్రకటించింది. ఆ ఎన్నికలో యూటీఎఫ్ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి తలపడగా, నర్సిరెడ్డి గెలుపొందారు. తాజాగా, జరిగిన ఎన్నికలోనూ నర్సిరెడ్డి మరోసారి యూటీఎఫ్ అభ్యర్థిగా..

- మిగతా 7వ పేజీలో...

బ్యాలెట్లు భద్రంగా స్ట్రాంగ్ రూమ్‌లో..

నియోజకవర్గంలోని మొత్తం 200 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగిశాక పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో అధికారులు బ్యాలెట్ బాక్సులకు సీల్ వేశారు. ఈ బాక్సులన్నింటినీ అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి ప్రత్యేక వాహనాల్లో కట్టుదిట్ట పోలీస్‌బలగాల భద్రత నడుమ నల్లగొండలోని స్టేట్‌వేర్ హౌసింగ్ గోదాములకు గురువారం రాత్రికే తరలించారు. ఈనెల 3న కౌంటింగ్‌కు ఇప్పటికే సన్నాహాలు పూర్తయ్యాయి. కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర బలగాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఆర్మ్డ్ రిజర్వ్ బలగాలతో భారీ భద్రత ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.


జిల్లా	మొత్తం ఓట్లు	10 గంటలకు	12 గంటలకు	2 గంటలకు	పోలింగ్ ముగిసే సమయానికి
యాదాద్రి	984	159 (16.16)	478 (48.58)	821 (83.43)	950 (96.54)
సూర్యాపేట	2664	391 (14.68)	1213 (45.53)	1988 (74.62)	2530 (94.97)
నల్లగొండ	4683	951 (20.31)	2598 (55.48)	3775 (80.61)	4433 (94.66)
మొత్తం	8331	1501 (18.01)	4289 (51.50)	6584 (79.03)	7913 (94.98)

ఓట్ల కోసం ప్రతినిధుల తాపత్రయం

పోలింగ్ కేంద్రాలకు సమీపంలో పోల్‌చిట్టీలు అందజేసిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అభ్యర్థులకు మద్దతు ఇచ్చిన ప్రతినిధులు, రాజకీయ పార్టీల కార్యకర్తలు చివరి నిమిషం వరకు వారి అభ్యర్థికి ఓట్లేయాలని కోరుతూ ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ప్రత్యేకంగా శిబిరాల వద్ద పోల్‌చీటీలు అందిస్తూ వారి అభ్యర్థికి ఓటేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మధ్యాహ్నం తర్వాత ఓటేయని వారిని గుర్తించి సంఘాల నాయకులు ఫోన్లు చేసి, వాహనాలు పంపి వారిని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. మొత్తంగా చివరి నిమిషం వరకు ఓట్ల కోసం సంఘాల నాయకులు, అభ్యర్థుల తరుపు ప్రతినిధులు తాపత్రయపడ్డారు.



ఓటు అభ్యర్థిస్తున్న ఓ సంఘం నాయకులు



2019లో పోలింగ్ ఇలా..



నల్లగొండ, వరంగల్, ఖమ్మం, శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గానికి 2019లో జరిగిన ఎన్నికలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 89.25శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 20,888 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 18,886 మంది(89.25 శాతం) ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట జిల్లాలోని 22 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2183 ఓట్లు ఉండగా 2016 ఓట్లు పోలయ్యాయి. ఓటింగ్ 92.35శాతం నమోదైంది. యాదాద్రి జిల్లాలో 17మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1320మంది ఓటర్లకు 1223 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 92.65 శాతం పోలింగ్ నమోదైంది.

	2025లో..			2019లో..		
జిల్లా	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
నల్లగొండ	4683	4433	94.66	3859	3583	92.85
సూర్యాపేట	2664	2530	94.97	2183	2016	92.35
యాదాద్రి	984	950	96.54	1320	1223	92.65
సిద్దిపేట	166	156	93.98	163	142	87.11
జనగామ	1002	945	94.31	853	768	90.06
హనుమకొండ	5215	4780	91.66	4315	3838	88.95
వరంగల్	2352	2214	94.13	805	697	86.63
మహబూబాబాద్	1663	1571	94.47	1087	957	88.04
జె.భూపాలపల్లి	329	308	93.62	162	136	83.25
ములుగు	628	583	92.83	464	414	89.22
భద్రాద్రి	2022	1858	91.94	2043	1797	87.96
ఖమ్మం	4089	3804	93.03	3634	3315	91.22
మొత్తం	25,797	24,133	93.55	20,888	18,886	89.25

బ్రహ్మోత్సవం చూతము రారండి



» బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన లక్ష్మీనృసింహుడి క్షేత్రం
» రేపటి నుంచి ఉత్సవాలు ఆరంభం
» 11 రోజులపాటు నిర్వహణ

కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం.. మహిమాన్విత పంచ నారసింహ క్షేత్రం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. లక్ష్మీసమేత నృసింహుడి బ్రహ్మోత్సవాలు చూసేందుకు రారండి అంటూ దేవస్థానం అతిరథ మహారథులు, భక్తులకు పిలుపునిచ్చింది. లోకకల్యాణం.. విశ్వశాంతి కోసం ముక్కోటి దేవతలు ఆహుతులుగా అంగరంగ వైభవంగా 11రోజుల పాటు నిర్విఘ్నంగా జరిగే లక్ష్మీనరసింహుల తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. గతంలో మాదిరిగానే సుమారు రూ.3.15 కోట్ల అంచనా వ్యయంతో ఈ బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నట్లు దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఏ.భాస్కర్‌రావు తెలిపారు.

●7లో..

దారం ఎక్కని సూదులు!

» రెడీమేడ్ ఫ్యాషన్‌తో కుదేలవుతున్న 'టైలర్లు'
» పల్లెల్లో ఆగిన కుట్టు మిషన్ల 'సప్పుళ్లు' » నేడు టైలర్స్ డే



●6లో..

ఈయన పేరు సూరేపల్లి నరేందర్. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామం. 35 ఏళ్లుగా కులవృత్తి టైలరింగ్ చేస్తున్నాడు. పొట్ట..బట్టకు తప్ప పెద్దగా సంపాదించింది ఏమీలేదు. ఐనా మరో పని చేయలేక ఈ వృత్తిలోనే కొనసాగుతున్నాడు. ఆయనకు ఓ కుమారుడు, కుమార్తె ఉండగా కుమార్తె వివాహం చేశాడు. నానాటికీ ఉపాధి గగనమవుతున్న ఈ వృత్తితో జీవితం గడవడం కష్టంగా మారిన నేపథ్యంలో కుమారుడిని టైలరింగ్ వృత్తిలోకి రానివ్వలేదు. ప్రస్తుతం అతడి కుమారుడు కులవృత్తికి బదులుగా ఫొటో స్టూడియో పెట్టుకుని ఈవెంట్‌లు చేస్తున్నాడు. కాగా నరేందర్ వయసు మీదపడటంతో పాటు కొత్త డ్రెస్‌లు కుట్టించుకునే వారి సంఖ్య తగ్గడంతో ఉపాధి తగ్గి రోజుకు రూ.300లు మించి సంపాదించడం లేదు.

● ఆంధ్రజ్యోతి, నార్కట్‌పల్లి

చూడముచ్చటగా తెప్పోత్సవం

నల్లగొండ కల్చరల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యో తి): మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా గురువారం నల్లగొండ పరిధి పానగల్‌లోని ఛాయా సోమేశ్వరాయలయంలో సాయంత్రం తెప్పోత్సవం చూడముచ్చటగా సాగింది. అర్చకులు ఉదయ్ కుమార్, అజయ్ కుమార్, మల్లయ్య చారిలు ఈ వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలకరించిన పడవలో స్వామి వారిని ఆశీనులను చేసి కోనేరులో విహరింపజేశారు. తెల్లవారుజామున అగ్నిగుండాల మహోత్సవాన్ని జరిపారు. భక్తులు స్వామి వారి పల్లకిని ఎత్తుకొని అగ్నిగుండాలు దాటారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ఈవో బాలకృష్ణ, నిర్వాహకులు గుండెబోయిన యాదయ్య, పల్‌రెడ్డి రవీందర్ రెడ్డి, బుర్రి రజితయాదయ్య, కొడిదెల ఎల్ల య్య, ఆలకుంట్ల మోహన్‌బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పచ్చల సోమేశ్వరాలయంలో ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు నవీన్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, సాయంత్రం స్వామి వారి ప్రభ సేవ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.



● కౌంటింగ్‌కు ఏర్పాట్లు



ఎమ్మెల్సీ పోలింగ్ ముగియగానే ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులను గురువారం రాత్రి నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్టేవేర్ హౌసింగ్ గోదాముకు తరలించారు. ఇక్కడే కౌంటింగ్ నిర్వహించనుండగా, ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ గురువారం రాత్రి పరిశీలించారు.

జాతీయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ...

అసెంబ్లీలో తీర్మానం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): జాతీయ మర్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం నల్లగొండ పట్టణంలోని మగ్ధుమ్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. అందుకు నిరసనగా దేశవ్యాప్తంగా చట్టాలను వెనక్కి తీసుకోవాలని 13 నెలలపాటు ఢిల్లీ సరిహద్దులను మూసివేసి పోరాడిన ఫలితంగా, ప్రధాని దేశ చట్టాలను వెనక్కు తీసుకున్నారన్నారు. ఆ చట్టాలను మళ్లీ ప్రవేశ పెట్టేందుకు జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం ముసాయిదాలో పేర్కొనడం సరికాదన్నారు. ఈ విధానాన్ని ఉపసంహరించుకునే విధంగా దేశవ్యాప్తంగా రైతాంగం రెండోదశ ఉద్యమానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా కేరళ, పంజాబ్‌లో అసెంబ్లీలో తీర్మానాలు చెయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మార్చి 1 నుంచి 5 వరకు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మిర్చి పంటకు ధర దారుణంగా పడిపోయిందని, కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర రూ.11,600 నిర్ణయించిందని, ఇది కేవలం కంటితుడుపు చర్య మాత్రమేనన్నారు. ఒక ఎకరానికి మిర్చి పెట్టుబడి దాదాపు రెండు లక్షలకుపైన ఖర్చు అవుతుంటే, అందుకు మద్దతు ధర కేవలం రూ.11,600 అయితే రైతులకు ఏవిధంగా మిగులుతుందన్నారు. ఈ ఏడాది మిర్చి పంటపై కేంద్రానికి రూ.00 కోట్ల ఆదాయం వస్తుంటే, పండించిన రైతులేమో ఆత్మహత్యలు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ, రైతు భరోసా పూర్తి అమలు కాలేదని, అమలుకోసం రైతులు ఎదురుస్తున్నారు. పంటల సీజన్‌లో రైతులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఉజ్జిని యాదగిరిరావు, ఎండీ మోహినుద్దీన్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి గురజ రామచంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు దేప సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

దారం ఎక్కని సూదులు!



- రెడీమేడ్ ఫ్యాషన్‌తో కుదేలవుతున్న 'టైలర్లు'
- పల్లెల్లో ఆగిన కుట్టుమిషన్ల 'చప్పుళ్లు'
- 50 ఏళ్లు దాటిన టైలర్లకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్
- 'చిరిగిన దుస్తులకు కుట్లేస్తున్నట్లు'గా ఉందని ఆవేదన

ఎంత సౌష్టవమైన శరీరం ఉన్నా అందుకు తగ్గట్టుగా వస్త్రధారణ ఉంటేనే అందం మరింత కాంతివంతమవుతుంది. వస్త్రధారణ ఆకట్టుకునేలా ఉండేందుకు వస్త్రాల రంగు, నాణ్యత ఒక్కటే సరిపోదు, వ్యక్తికి అందం వచ్చేలా కుట్టగలిగే వృత్తి నైపుణ్యం ఉన్న టైలర్లతోనే అది సాధ్యం. అయితే రెడీమేడ్ ప్రపంచం అన్నిరంగాల వృత్తులతో పాటు టైలరింగ్ వృత్తిపై కూడా తీవ్రప్రభావాన్ని చూపుతోంది. 30 ఏళ్ల కిందట దర్జాగా బతికిన దర్జీలు ఇప్పుడు దినదినగండంగా బతుకీడుస్తున్నారు. ఫ్యాషన్ రంగం ప్రభావంతో కొత్త దుస్తులు కుట్టించుకునేవారి సంఖ్య నానాటికీ తగ్గిపోతోంది. ఉపాధి కొరవడి 'దారం ఎక్కని సూదులు'గా టైలర్ల వృత్తి చేరుకుంటోంది. వారి పరిస్థితి ఓ వృద్ధ టైలర్ మాటల్లో 'చిరిగిన బట్టలకు కుట్లు వేస్తున్నట్టుగా' మారిందని ఆవేదనకు అద్దం పడుతోంది. ఇదిలా ఉంటే లేడీస్ టైలర్లపై రెడీమేడ్ ప్రభావం అంతగా లేదు. జాతీయ టైలర్ల దినోత్సవం సందర్భంగా టైలర్ వృత్తిదారుల 'జీవనచిత్రం' పై 'ఆంధ్రజ్యోతి' కథనం

- (ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)

రెడీమేడ్ ఫ్యాషన్ రంగంతో పదేళ్లుగా టైలరింగ్ వృత్తి కుదేలైంది. ఒకపుడు ప్రతీ గ్రామంలో కుట్టుమిషన్ల చప్పుడు వినిపించేది. ఆన్‌లైన్ షాపింగ్ వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడంతో టైలరింగ్ వృత్తికి ఉపాధి కొరవడుతూ వస్తోంది. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయడం అవి నచ్చకపోతే వాటిని మార్చి మరో జతను ఎంపిక చేసుకునే వెసులుబాటు ఉండటంతో చాలామంది యువత ఆన్‌లైన్ షాపింగ్‌పై ఆసక్తి చూపుతున్నారు. ఒకవేళ నేరుగా చూసి కొనుక్కోవాలనుకుంటే ఆఫర్లతో అదరగొట్టే రెడీమేడ్ దుకాణాల్లోకి వెళ్తున్నారు. ఒకప్పుడు దుస్తుల రంగు, నాణ్యత చూసి నాలుగేళ్లు మన్నే వాటిని అదీ పెద్దలు దగ్గరుండి పిల్లలకు కొనిచ్చేవారు. కానీ నేడు పిల్లలే ఆన్‌లైన్ షాపింగ్‌తో నచ్చిన రంగులో దుస్తులను కొనడంతో దుస్తులు కుట్టించుకునే వారి సంఖ్య పడిపోతూ వస్తోంది.

టైలర్స్ డే ప్రత్యేకం ..

అమెరికాకు చెందిన విలియమ్స్ ఎలియాస్ హోవే అనే వ్యక్తి ఫిబ్రవరి 28న మొట్టమొదటగా కుట్టు మిషన్‌ను కనిపెట్టి ప్రపంచానికి పరిచయం చేశాడు. అదే రోజు అతని పుట్టిన రోజు కావడం కుట్టు మిషన్‌ను కనిపెట్టడం నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 28న ప్రతి దర్జీ టైలర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించుకుని అతడిని స్మరించుకుంటారు.

ఆరోగ్య సమస్యలు

టైలర్లను ఆరోగ్య సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. 50ఏళ్ల వయసు వచ్చే సరికి ప్రధానంగా కంటి సమస్యలు వచ్చి కనీసం సూదిలో దారం కూడా ఎక్కించలేని పరిస్థితి ఏర్పడుతోంది. బట్టలను సైజుల వారీగా కట్ చేసేందుకు అదే పనిగా గంటల తరబడి నిలబడుతుండటంతో కొందరు వెరికోస్ బారిన పడుతున్నారు. దుస్తులను కుట్టే క్రమంలో నడుంవాల్చలేక నడుంనొప్పి, కాళ్ల నొప్పి టైలర్లను ఆరోగ్య పరంగా బాధిస్తున్నాయి.

వృత్తిదారులపై ప్రభావం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో టైలరింగ్ వృత్తిపనే ఆధారపడిన కుటుంబాలు సుమారు 15 వేల కుటుంబాల వరకూ ఉన్నాయి. వీరంతా గతంలో తమ తండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన కుల వృత్తి అయిన టైలరింగ్‌నే జీవనాధారంగా చేసుకుని కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం రెడీమేడ్ ఫ్యాషన్ రంగ ప్రవేశంతో టైలరింగ్ ఉపాధిపై ప్రభావం చూపుతోంది. దీంతో వారు తమ వారసులను ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాల వైపు పంపిస్తున్నారు.

టైలర్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి

రాష్ట్ర ప్రభుత్వం టైలర్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని కొన్నేళ్లుగా దర్జీలు ప్రభుత్వాలను వేడుకుంటున్నారు. ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వారికి కంటిచూపు మందగించే అవకాశం ఉన్నందున వీరికి పెంఛన్లు అంజేయాలంటున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు అందజేసే ఏకరూప దుస్తుల కుట్టు పనిని టైలర్లకే అందించాలని కోరుతున్నారు. గతంలో దర్జీల అభివృద్ధి కోసం 2008లో సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జీవో 86ను విడుదల చేశారు. దాని ద్వారా చర్యలు చేపట్టారు. వారికి బీమా సౌకర్యాన్ని కల్పించడం, సొంత ఇల్లు, ఇతర ప్రభుత్వ పథకాలు వర్తించేందుకు ప్రణాళిక సిద్ధంచేశారు. ఆ జీవో కార్యరూపం దాల్చేలేదు. దీంతో ప్రభుత్వాలు తమ అభివృద్ధికి కృషి చేయాలని దర్జీలు కోరుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి-సూర్యాపేట టౌన్/భువనగిరి రూరల్)

కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలి



టైలరింగ్ వృత్తిని నమ్ముకుని జీవించే వారిని ప్రభుత్వం ఆదుకోవాలి. టైలర్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని ఎలాంటి షరతులు లేకుండా టైలర్లకు వర్తింపజేయాలి. టైలరింగ్ దుకాణాలు పెట్టుకునే వారికి ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రుణాలు అందించాలి.

- నగేష్, టైలర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు

వృద్ధాప్యం పింఛన్ అందజేయాలి



వయస్సు పైబడిన టైలర్లకు ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్ అందజేయాలి. ముఖ్యంగా రైతులకు, గౌడన్నలకు మాదిరిగా పింఛన్ ఇవ్వాలి. వృత్తిని నమ్ముకొని జీవించే వారి పరిస్థితి దయనీయంగా మారింది.

- తెంబరేణి వీరేష్... టైలర్ సూర్యాపేట

యూనిఫాంలు కుట్టే అవకాశం కల్పించాలి



నేను 30 ఏళ్లుగా దర్జీగా చేస్తున్నా, దుస్తులు కుట్టించుకునే వారి శాతం రోజు రోజుకూ తగ్గుతోంది. మా పనికి గిరాకీ ఉండట్లేదు. దుకాణాల అద్దె చెల్లింపు కూడా భారంగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫాంలు కుట్టేందుకు అవకాశం కల్పిస్తే ఉపాధి పరంగా కొంత ఊరట లభిస్తుంది. ఆర్థికంగా ఆసరా అవుతుంది.

- కొత్త సత్యం, టైలర్ భువనగిరి.

కంటి చూపు తగ్గింది



ఎన్నో సంవత్సరాల నుంచి టైలరింగ్ వృత్తిగా జీవనం సాగిస్తున్న ప్రస్తుతం వయస్సు మీద పడడంతో కంటి చూపు తగ్గింది. ప్రభుత్వం ఆదుకుని పింఛన్ అందజేయాలి. చిన్న చిన్న రిపేర్లకు మాత్రమే వస్తున్నారు. సరైన ఉపాధి లేకుండా పోయింది. కుటుంబాన్ని పోషించడం భారంగా మారింది. గతంలో నాయకులు మావద్ద దుస్తులు కుట్టించుకునే వారు. ప్రస్తుతం వారు కూడా రెడీమేడ్ దుస్తువులనే వాడుతున్నారు. రోజువారి కూలీలకన్నా తక్కువగా ఆదాయం వస్తోంది. ప్రభుత్వం టైలరింగ్ వృత్తిని కాపాడాలి.

- జలంధర్, టైలర్, సూర్యాపేట

అద్దెలు కట్టలేకపోతున్నాం



టైలరింగ్ వృత్తిలో 30 ఏళ్లుగా ఉన్నా, గతంలో ప్రతీ రోజూ కొత్త దుస్తులను కుట్టేందుకు చేతినిండా పని ఉండేది. రెడీమేడ్ డ్రెస్‌ల రాకతో పదేండ్లుగా మాకు డిమాండ్ తగ్గింది. షట్టర్లకు అద్దె కూడా చెల్లించలేని స్థితిలో ఉన్నాం. గడ్డు పరిస్థితిని అనుభవిస్తున్నాం. నేను చిన్నతనంలో తులం బంగారం సమర్పించుకుని వృత్తి శిక్షణ తీసుకున్నా. ఇపుడు ఉచితంగా నేర్పిస్తామన్నా ఆసక్తి చూపే వారు లేరు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేదు. టైలర్ అంటే పిల్లనిచ్చే పరిస్థితి లేదు. ఇతర కులవృత్తిదారులకు ఇచ్చినట్టే 50 ఏళ్లు దాటిన ప్రతీ టైలర్‌కు ఆసరా పింఛన్ ఇవ్వాలి.

- కొత్తకొండ మహేష్, నార్కట్‌పల్లి

ఉచిత విద్యుత్‌తో పాటు ప్రభుత్వం సహకరించాలి



రెడీమేడ్ దుస్తుల రాకతో టైలరింగ్ వృత్తి దారుణమైంది. టైలర్లను ఆదుకునేందుకు ప్రభుత్వం సహకరించాలి. చేతినిండా కుట్టు పనిలేకున్నా కేవలం కుల వృత్తిపైన అభిమానంతోనే కొనసాగుతున్నాం. అదేవిధంగా ప్రతీ టైలర్ దుకాణానికి నాయీబ్రాహ్మణులు, రజకులకు ఇచ్చినట్లుగానే 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందజేయాలి. స్కూల్ యూనిఫాలను కుట్టే అవకాశం కల్పించాలి.

- నామ రాంప్రసాద్, మేరు వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు, నల్లగొండ

లేడీస్ టైలర్లపై రెడీమేడ్ ప్రభావం తక్కువే



దాదాపు 30 ఏళ్లుగా టైలరింగ్ వృత్తిలో ఉన్నా, వేల మందికి తర్ఫీదునిచ్చా. ప్రస్తుతం వారంతా లేడీస్ టైలర్స్‌గా పనిచేస్తూ ఆర్థిక భరోసాతో నిలిచారు. రెడీమేడ్ ఫ్యాషన్ రంగం లేడీస్ టైలర్స్‌పై అంతగా ప్రభావం చూపలేదు. వైవిధ్యంగా, ఆకర్షించే డిజైన్లతో ఆడవాళ్ల జాకెట్లు కుట్టే టైలర్లకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది.

- కొప్పు పద్మ, నార్కట్‌పల్లి

రెడీమేడ్ వైపే మొగ్గు

● 'ఆంధ్రజ్యోతి' సర్వేలో ప్రజల అభిప్రాయం

(ఆంధ్రజ్యోతి-హుజూర్‌నగర్)

నేటి ఫ్యాషన్ ప్రపంచంలో యువతీ, యువకులు రెడీమేడ్ దుస్తులు ధరించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో దర్జీలకు పని కరువవుతోంది. ఈ క్రమంలో టైలరింగ్, ఫ్యాషన్ దుస్తులపై 'ఆంధ్రజ్యోతి' సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో అత్యధికులు రెడీమేడ్ దుస్తులనే ఉపయోగిస్తున్నట్లు తేలింది. 100 మందిలో 38 మంది రెడీమేడ్ దుస్తుల వైపే ఆకర్షితులవుతున్నట్లు చెప్పారు.


ప్రతీ అంశంపై 100 మంది చొప్పున సర్వే చేయగా...



దర్జీలు కుట్టే దుస్తులపై 27 మంది ఇష్టం వ్యక్తం చేశారు. మిగతా అప్పటి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్నట్లు అభిప్రాయం తెలిపారు. దర్జీ కుట్టుకూలికే రెడీమేడ్ దుస్తులు లభిస్తుండటం, అప్పటికప్పుడు కోరిన విధంగా లభిస్తుండటంతో రెడీమేడ్ వైపు మొగ్గుచూపిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా దర్జీలకు చెల్లించే కుట్టుకూలి ఎక్కువేనని, పర్వాలేదని 34 మంది చొప్పున అభిప్రాయపడ్డారు. పదేళ్లలో దర్జీల జీవనచిత్రం పర్వాలేదని ఎక్కువగా 42 మంది అభిప్రాయపడ్డారు. 30 మంది చెప్పలేమని, ఇబ్బందికరమని 28 మంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఉన్నతస్థాయి వ్యక్తులు, యువకులు బ్రాండెడ్ కంపెనీల వైపు పరుగులు పెడుతున్నట్లు సర్వేలో వెల్లడైంది. ఆన్‌లైన్ మార్కెట్ సౌకర్యం అందరికీ అందుబాటులోకి రావడం కూడా టైలర్స్ ఉపాధిపై తీవ్ర ప్రభావంచ చూపింది. ఇదిలా ఉండగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మహిళలు కూడా టైలరింగ్ వృత్తిలో స్థిరపడ్డారు. జాకెట్లు, లంగాలు, మోడరన్ దుస్తులతో పాటుగా పంజాబీ, డ్రెస్సులు కూడా కుడుతూ జీవనోపాధి పొందుతున్నారు.

ఎంతకాలం మోసపు మాటలు : ఎంపీ చామల

భువనగిరి (కలెక్టరేట్), ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ నాయకులకు ఎప్పుడు ఏది మాట్లాడాలో తెలియక మతి లేకుండా మాట్లాడుతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఈ మోసపు మాటలు ఎంతకాలం కవితమ్మా, కాకమ్మ కథలు బంద్ చేయాలంటూ ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల ప్రధాని మోదీని ఢిల్లీలో కలిసిన సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యాలను ఎంపీ చామల ఖండించారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన మరిచిపోలేని నియంతృత్వపాలనను ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకుంటారన్నారు. ఉద్య మస్ఫూర్తికి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో తెలంగాణకు తొలి సీఎం దళితుడే అని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి మోసం చేసిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. ఢిల్లీలో లిక్కర్ స్కాంలో జైలుకెళ్లి వచ్చిన కవిత కాంగ్రెస్ ప్రజాపాలనపై విమర్శిస్తే బాగుండదని హితవు పలికారు.



లేగ దూడలతో పాడి రైతు కృష్ణ

ఆవుకు కవల దూడలు

భువనగిరి టౌన్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి):యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మునిసిపల్ పరిధిలోని రాయిగిరికి చెందిన పాడి రైతు కొత్త కృష్ణకు చెందిన ఆవు ఒకే కాన్పులో రెండు లేగ దూడలకు జన్మనిచ్చింది. గురువారం జరిగిన ప్రసవంలో రెండు లేగ ఆవు దూడలు జన్మించాయి. ఆ రెండు కూడా ఆరోగ్యంగా ఉన్నాయి. అయితే ఆవు ఒకే కాన్పులో కవల దూడలకు జన్మనివ్వడం అరుదైన ఘటన అని పలువురు రైతులు తెలిపారు.

ప్రాణాలు బలిగొన్న వాగునీరు

● ఆరేళ్ల బాలుడి దుర్మరణం

కనగల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా కనగల్ మండలం జీ.ఎడవల్లి గ్రామశివారులోని వాగు నీటిలో పడి ఆరేళ్ల బాలుడు మృతి చెందాడు. ఏఎస్ఐ నర్సింహారెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పర్వనబోయిన భోపాల్, అరుణ దంపతులకు ఇద్దరు కుమారులున్నారు. పెద్దకుమారుడు విఘ్నేష్ కాగా చిన్నకుమారుడు చరణ్‌తేజ్(6) కాగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఎల్‌కేజీ చదువుతున్నాడు. గురువారం ఉదయం తల్లి అరుణ కూలి పనులకు వెళ్లగా తండ్రి భోపాల్ చరణ్‌తేజ్‌ను ఇంటి వద్ద ఉంచి పెద్దకుమారుడిని వెంట తీసుకుని గ్రామ శివారులోని పొలం వద్దకు వెళ్లాడు. వారు వెళ్లిన కొద్దిసేపటికే చరణ్‌తేజ్ కూడా పొలంవద్దకు ఇంటి నుంచి ఒంటరిగా బయలుదేరాడు. మార్గమధ్యలో వాగు వాగునీటిలో చరణ్‌తేజ్ పడిపోయి మృతి చెందాడు. మధ్యాహ్నం అటుగా వెళ్తున్న రైతులకు బాలుడి మృతదేహం నీటిమడుగులో తేలుతూ కనిపించింది. రైతులు బాలుడి మృతదేహాన్ని బయటికి తీసి విషయాన్ని తండ్రి భోపాల్‌కు తెలిపారు. ఉదయం ఇంటి వద్ద ఆడుకుంటూ ఉన్న కుమారుడు అంతలోనే మృత్యువాత పడటంతో భోపాల్, అరుణ దంపతులు కన్నీరుమున్నీరయ్యారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు. నల్లగొండ ప్రభుత్వాసుపత్రిలో చరణ్‌తేజ్ మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాలుడి తండ్రి భోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.



చరణ్‌తేజ్ మృతదేహం

చందుపట్లలో పందెం కోళ్లు స్వాధీనం

మద్దిరాల, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి అనుమతి లేకుండా, గుట్టు చప్పుడు కాకుండా సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం చందుపట్ల గ్రామ శివారులో పందెలకు వినియోగిస్తున్న కోళ్లను పట్టుకున్నట్లు ఎస్ఐ వీరన్న గురువారం తెలిపారు. చందుపట్ల గ్రామానికి చెందిన పాల్వాయి సురేష్, కొరివి మహేష్, నూతనకల్ గ్రామానికి చెందిన సైదులు, వెంకటనాగరాజు, ఉకుళ్ల గ్రామానికి చెందిన గంధ లక్ష్మణ్, భూక్య శ్రీను, పస్తాల గ్రామానికి చెందిన వజ్జె ఎల్లయ్య గ్రామ శివారులో కోడి పందేం ఆడుతుండగా సమాచారం మేరకు ఏఎస్ఐ మల్లయ్య దాడి చేసి నాలుగు పందెం కోళ్లను, 16కత్తులు, రెండు బైక్‌లు, ఒక ఆటో, రూ.4800నగదును స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. అనంతరం పశువైద్యాధికారి సుశ్మిత పంచనామా నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



చందుపట్ల గ్రామశివారులో పందెం కోళ్లను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

దేవరకొండలో వరుస దొంగతనాలు, దాడులు

దేవరకొండ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలో మహిళలపై దాడులు, పట్టపగలు దొంగతనాలు, సైబర్ నేరాలు ఇటీవల పెరిగిపోయాయి. దీంతో పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇంటికి తాళంవేసి ఊరెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. చోరీల నివారణకు పోలీసుల చర్యలు తీసుకుంటున్నా ఒక సంఘటన తరుచూ జరుగుతూనే ఉన్నాయి. నాలుగురోజుల కిందట తాటికోలు రోడ్డులో బిక్షాటన చేసే మహిళపై గుర్తుతెలియని వ్యక్తి దాడి చేశాడు. గాయపడిన మహిళను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అదేవిధంగా దేవరకొండ గిరిజన బాలికల పాఠశాలలోకి గుర్తుతెలియని ఆకతాయి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేశాడని విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దేవరకొండ పట్టణం మీనాక్షిప్లాజాలో ఉంటున్న వ్యాపారి శీల వాసు కుటుంబసభ్యులతో కలిసి ఈ నెల 19న ఇంటికి తాళంవేసి హైదరాబాద్ శుభకార్యానికి వెళ్లాడు. సాయంత్రం ఇంటికి వచ్చేసరికి రూ.16 లక్షలకు పైగా బంగారం, నగదు అపహరణకు గురైంది. ఇటీవలే అయ్యప్పనగర్‌లో మునుకుంట్ల విష్ణువర్ధన్‌రెడ్డి ఇంటికి తాళంవేసి స్వగ్రామమైన కొండభీమనపల్లికి వెళ్లాడు. అదునుగా దొంగలు ఇంట్లోని రూ.లక్షన్నర నగదు, తులం బంగారం, వెండి వస్తువులను అపహరించారు. జనవరిలో తాటికోలుకు చెందిన పత్తి రైతు మారేపాకల నిరంజన్ పత్తిని విక్రయించగా వచ్చిన డబ్బులు బ్యాంక్ ఖాతాలో పడ్డాయి. బ్యాంక్ నుంచి రూ.3లక్షలు విత్‌డ్రా చేశాడు. ఆ డబ్బులను బైక్ డిక్కీలో పెట్టుకొని పట్టణంలోని మెడికల్ దుకాణానికి చేరుకున్నాడు. వాహనాన్ని అక్కడే నిలిపి వెళ్లి వచ్చేసరికి డిక్కీలోని రూ.3 లక్షలు చోరీకి గురయ్యాయి. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు విచారణ చేసినా దొంగలు దొరకలేదు. తరుచూ దొంగతనాలు దేవరకొండ పట్టణంలో జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిఘా ఏర్పాటు చేసి దొంగతనాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



శీల వాసు ఇంట్లో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీం(ఫైల్)

పనిచేయని సీసీ కెమెరాలు

దేవరకొండ పట్టణంలోని ప్రధాన వీధులు ముఖ్యకూడళ్లలోని సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో దొంగల ఆగడాలు పెరిగిపోయాయి. సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి సైబర్ నేరాలు, దొంగతనాలకు పాల్పడుతున్నవారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలి


దేవరకొండలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. తాటికోలు రోడ్డులో బిక్షాటన చేస్తున్న మహిళపై దాడి చేసిన నిందితుడిని గుర్తించేందుకు విచారణ చేపట్టాం. రోజూ కలిసి వెంట ఉండే వ్యక్తే దాడికి పాల్పడినట్లుగా తెలుస్తోంది. విచారణ చేస్తున్నాం. దొంగతనాలు, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి నిఘా ఏర్పాటు చేశాం.

నర్సింహులు, సీఐ, దేవరకొండ

మహిళపై దాడి

దేవరకొండ, ఫిబ్రవరి, 27 (ఆంధ్రజ్యోతి) : మహిళపై యువకుడు దాడికి పాల్పడిన సంఘటన నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణ శివారులోని తాటికోల్ రోడ్డులో గురువారం ఆలస్యంగా వెలుగుచూసింది. సీఐ నర్సింహులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు దేవస్థానం దగ్గర ఓ మహిళ బిక్షాటన చేస్తుండేది. ఆ మహిళ మరొక బిక్షాటన చేసే వ్యక్తితో కలిసి ఉంటుంది. కాగా ఈ నెల 22వ తేదీన ఇద్దరూ కలిసి దేవరకొండ చేరుకొని పట్టణ శివారులో ఓ చెట్టు కిందకు చేరుకొని మాటామాటా పెరగడంతో గొడవపడ్డారు. ఆ వ్యక్తి ఆమెపై దాడి చేయగా కేకలు వేయడంతో అటుగా వెళ్తున్న స్థానికులు అక్కడికి చేరుకునే లోపే ఆ వ్యక్తి పరారయ్యాడు. దీంతో స్థానికులు విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ మహిళను దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహించినట్లు సీఐ నరసింహులు తెలిపారు.దాడికి పాల్పడిన వ్యక్తి వివరాలు సేకరిస్తున్నామని త్వరలో పట్టుకొని చర్యలు తీసుకుంటామని, గాయపడ మహిళకు మతిస్థిమితం సరిగా లేదని సీఐ తెలిపారు.

కుటుంబ సమస్యలతో యువకుడి ఆత్మహత్య



శ్యాంసుందర్(ఫైల్‌ఫొటో)

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): కుటుంబ సమస్యలతో మనస్తాపం చెందిన యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగింది. గ్రామస్థులు, ఎస్ఐ ఎన్ ధర్మ తెలిపిన వివరాల ప్రకారం ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉడుగు యాదయ్య, పూలమ్మల చిన్నకుమారుడు శ్యాంసుందర్(29) పెయింటింగ్ పనిచేస్తూ జీవితం గడుపుతున్నాడు. సుమారు నాలుగు నెలల కిందట నకిరేకల్ మండలానికి చెందిన శృతితో ఆయనకు వివాహమైంది. కుటుంబంలో చిన్నచిన్న తగువులు జరుగుతున్నట్లు సమాచారం. ఇదివరకోసారి తగువు పెట్టుకుని చస్తానని బెదిరించి గదిలోకి వెళ్లి ఆ తరువాత బయటకు వచ్చేవాడు. బుధవారం సాయంత్రం కూడా మద్యం తాగొచ్చిన శ్యాంసుందర్ తల్లి, భార్యతో ఘర్షణ పడి చస్తానని బెదిరిస్తూ గదిలోకి వెళ్లాడు. ఎప్పటిలానే చేస్తున్నాడనుకున్న కుటుంబ సభ్యులు ఆ విధంగానే భావించారు. ఇంట్లో జరిగిన తగువును శ్యాంసుందర్ గుర్తుచేసుకుని మనస్తాపంతో గదిలో ఉరేసుకున్నాడు. గదిలోకి వెళ్లిన వ్యక్తి ఎంతకూ రాకపోవడంతో తలుపులను ధ్వంసం చేసి వెళ్లగా అప్పటికే విగతా జీవిగా మారాడు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శ్యాంసుందర్ తల్లి పూలమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హుక్కా సేవిస్తున్న ఎనిమిదిమంది పోలీసుల అదుపులో

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు మండలకేంద్రంలో మహాశివరాత్రి రోజున బుధవారం రాత్రి నిషేధిత హుక్కా సేవిస్తున్న ఎనిమిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అందులో ఒక యువతి ఉన్నట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని పోలీసులు దాటవేస్తున్నారు. పూర్తిస్థాయి విచారణ జరిగేంత వరకూ అధికారులు విషయాన్ని గోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం. యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అయినా గ్రామాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతుండటంతో పూర్తిస్థాయిలో నియంత్రణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కండక్టర్‌పై దాడి, ప్రయాణికుడిపై కేసు

చౌటుప్పల్‌రూరల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : కండక్టర్‌పై దాడి సంఘటనలో ప్రయాణికుడిపై కేసు నమోదుచేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం దిల్‌సుఖ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు చౌటుప్పల్‌కు వచ్చింది. చౌటుప్పల్‌కు చెందిన కడగంచి జంగయ్య బస్సులో చౌటుప్పల్‌కు వచ్చాడు. కండక్టర్ శ్రీధర్‌రెడ్డి టికెట్ ఇచ్చి చిల్లరలేదని టికెట్ వెనకాల డబ్బులు రాసి ఇచ్చాడు. బస్సు దిగగానే చిల్లర అడగ్గా ముగ్గురు ప్రయాణికులకు కలిపి డబ్బులు చెల్లించాడు. ఈ విషయమై ప్రయాణికుడు జంగయ్య కండక్టర్ శ్రీధర్‌రెడ్డితో వాగ్వాదం చేశాడు. కోపోద్రిక్తుడైన జంగయ్య కండక్టర్‌పై దాడి చేశాడు. ఘటనపై శ్రీధర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు ప్రయాణికుడు జంగయ్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

యాదగిరీశుడికి బ్రహ్మోత్సవ శోభ



విద్యుత్ దీపాలతో వెలుగుతున్న దేవస్థానం

- బ్రహ్మోత్సవం చూతము రారండి..
- రేపటి నుంచి ఉత్సవాలకు సర్వం సిద్ధం
- విద్యుత్ దీపాలతో ఇలా వైకుంఠపురంగా ఆలయం కనువిందు
- స్వర్ణ విమాన గోపురంతో భక్తులకు ఈసారి కొత్త అనుభూతి
- 11రోజుల పాటు బ్రహ్మోత్సవాల నిర్వహణ

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట పంచనారసింహుడి వార్షిక బ్రహ్మోత్సవాలకు దివ్య క్షేత్రం ముస్తాబైంది. భక్తుల కల్పతరువుగా భక్తజనాదరణ గల లక్ష్మీనృసింహుడి క్షేత్రాన్ని వేడుకలకు సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఏటేటా నిర్వహించినట్లు కాకుండా ఈ సారి స్వర్ణ విమాన గోపురం కలిగి కొత్త అనుభూతితో ఉత్సవాలు నిర్వహించనున్నారు. లోక కల్యాణం.. విశ్వశాంతి కోసం ముక్కోటి దేవతలు ఆహుతులుగా అంగరంగ వైభవంగా 11రోజుల పాటు జరిగే లక్ష్మీనరసింహుల తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు 2025 మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. కోరిన కోరికలు తీర్చే యాదగిరి నృసింహుడి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా దేశ, విదేశాలకు చెందిన భక్తులు తరలిరానున్నారు. ఇందు కోసం దేవస్థాన అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో మాదిరిగానే సుమారు రూ.3.15 కోట్ల అంచనా వ్యయంతో ఈ బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఏ. భాస్కర్‌రావు తెలిపారు. ఈ ఉత్సవాల కోసం పూర్తి కృష్ణశిల రాతితో నిర్మితమైన ఆలయం విద్యుత్ దీపాలు, వివిధ రకాల పుష్పాలంకరతో సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. క్షేత్రాన్ని పూర్తిగా విద్యుత్ దీపాలతో అలంకరించగా ఆ కాంతుల్లో రాత్రివేళ ఇలా వైకుంఠపురంగా భక్తులను కనువిందు చేస్తోంది. యాదగిరికొండ దేదీప్యమైన పాల్గుణ పున్నమి వెలుగుల్లో ఆధ్యాత్మిక ఉత్సవ శోభ సంతరించుకుంది. శనివారం స్వస్తివచనంతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు 7వ తేదీ (శుక్రవారం) స్వామిఅమ్మవారి ఎదుర్కోళ్ల ఉత్సవం, 8వ తేదీ(శనివారం) తిరు కల్యాణమహోత్సవం, 9వ తేదీ (ఆదివారం) దివ్య విమాన రథోత్సవం నిర్వహించనున్నారు. స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులు రూ.3వేల చెల్లించి టికెట్ తీసుకొని సాంప్రదాయ దుస్తులతో భక్తులు పాల్గొనాలని దేస్థాన అధికారులు సూచించారు. రాత్రి వేళల్లో జరిగే ఈ ఉత్సవాలు వేదమంత్రోచ్చారణలు, ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాలు, భక్తుల జయ జయధ్వానాలతో చూడముచ్చటగా జరుగనున్నాయి. పాంచరాత్ర ఆగమ శాస్త్ర సాంప్రదాయ రీతిలో జరిగే ఈ వార్షిక తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో అలంకార సేవలు, వాహన సేవలు విశేష పూజలు అందుకొని భక్తులను అశేషంగా అలరిస్తాయి. వందలాది మంది రుత్వికులు ఆలయ కైంకర్యాలు నిర్వహిస్తారు. వేదపండితులు చతుర్వేద పారాయణాలతో పాటు నిత్య హోమం నిర్వహిస్తారు. వేసవి కాలం అయినందున కొండబండ నుంచి ఉపశమనం పొందేందుకు తిరువీధుల్లో పూర్తిగా తెలుపు రంగు వేశారు. భక్తుల విశ్రాంతి కోసం తాత్కాలిక పందిళ్ల ఏర్పాటు చేయలేదు. బ్రహోత్సవాల తర్వాత ఆలయ ఉత్తర, తూర్పు తిరువీధి పూర్తిగా జర్మన్ హ్యాంగర్ ఫ్యాబ్రిక్ షెడ్డును ఏర్పాటు చేయనున్నట్లు ఈవో తెలిపారు.

అర్జిత సేవలు రద్దు

స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 11రోజుల పాటు భక్తులు జరిపించు నిత్య కల్యాణం,బ్రహ్మోత్సవం, సుదర్శన హోమం, సాయంత్రం జోడు సేవలు, ఏకాదశి లక్షపుష్పార్చన, ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు రాత్రి అర్చన, భోగాలు, 10 నుంచి 11వ తేదీ వరకు ఉదయం నిర్వహించే అభిషేకాలు, అర్చనలు రద్దు చేశారు.

1 నుంచి సంగీత మహాసభలు

దేవదేవుడి బ్రహోత్సవాలకు వచ్చే భక్తజనుల కోసం ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు నిర్వహించనున్నారు. 1వ తేదీ నుంచి తొమ్మిది రోజుల పాటు కొనసాగనున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కళాకారులు, ప్రముఖ విద్వాంసులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, భక్తి సంగీతం, చిందు యక్షగానం, ధార్మిక ఉపన్యాసాలు, పౌరాణిక నాటక ప్రదర్శనలు, జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన కళాకారులు సంగీత కార్యక్రమాలు ఉంటాయి.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి



స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి. ఆలయ ప్రాశస్త్యం, అలంకరణ సేవలు, వాటి విశిష్టతను భక్తులకు తెలిసేలా వివరించేందుకు పండితుడిని నియమిస్తాం. విశ్వవ్యాప్తమయ్యేలా సాంస్కృతిక కార్యక్రమాలతో ఇప్పటికే విస్తృతపచ్చేందుకు సంకల్పించాం. ఈ ఉత్సవాలకు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఉన్నతాధికారులకు ఇది వరకే ఆహ్వానాలు అందజేశాం. వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ప్రచారం నిర్వహించాం.

- ఈవో ఏపూరి భాస్కర్‌రావు, యాదగిరిగుట్ట, దేవస్థానం

తేదీ	ఉదయం	అలంకార సేవలు	రాత్రి	వాహన సేవలు
1	10	విశ్వక్సేన ఆరాధన, స్వస్తివాచనం, రక్షాబంధనం	6.30	మృత్యంగ్రహణం, అంకురారోహణం
2	8.11	అగ్ని ప్రతిష్ఠ,ధ్వజారోహణం	6.30	భేరీపూజ, దేవతాహ్వానం, హవనం
3	9	మత్స్యావతార సేవ, వేద పారాయణాలు ప్రారంభం	8	శేష వాహన సేవ
4	9	వటపత్రశాయి అలంకరణ సేవ	8	హంస వాహన సేవ
5	9	శ్రీ కృష్ణాలంకార (మురళీ కృష్ణుడు) సేవ	8	పొన్న వాహన సేవ
6	9	గోవర్ధనగిరిధారి అలంకరణ సేవ	8	సింహ వాహన సేవ
7	9	జగన్మోహిని అలంకరణ సేవ	8	అశ్వ వాహన సేవ,ఎదుర్కోళ్లోత్సవం
8	9	శ్రీరామ అలంకరణ సేవ,(హనుమంత వాహన సేవ)	8	గజ వాహన సేవ,తిరు కల్యాణోత్సవం
9	9	శ్రీమహావిష్ణువు అలంకరణ సేవ,(గరుడ వాహన సేవ)	8	దివ్య విమాన రథోత్సవం
10	10.30	మహాపూర్ణాహుతి, చక్రతీర్థం	8	శ్రీ పుష్పయాగం, దేవతోద్వాసన, దోపు ఉత్సవం
11	10	అష్టోత్తర శతఘటాభిషేకం	9	శృంగార దోలోత్సవం,ఉత్సవ సమాప్తి


ప్రధానాలయంలో నిత్య పూజలు నిర్వహిస్తున్న పురోహితులు

శివాలయంలో లక్షబిల్వార్చనలు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలోని పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి శివాలయంలో గురువారం లక్ష బిల్వార్చన పూజలు వైభవంగా నిర్వహించారు. నిత్య హవనాలు, శివపంచాక్షరీ జపాలు, నందీశ్వర పారాయణాలు, పంచసూక్త పఠనాలు, మూలమంత్ర జపాలు పారాయణీకులు చేశారు. రాత్రి రథపటోత్సవ ఘట్టాలను వైభవంగా నిర్వహించారు. ఉదయం నూతన వధూవరులు శివపార్వతులను, చరమూర్తులను కొలుస్తూ సుమారు మూడు గంటల పాటు లక్ష బిల్వ పత్రాలతో అర్చనలు నిర్వహించారు. సాయంత్రం రథపటోత్సవ పర్వాలను ప్రధాన పురోహితులు గౌరిభట్ల సత్యనారాయణశర్మ, శివాలయ ప్రధానార్చకులు గౌరిభట్ల నరసింహరాములుశర్మ, అర్చక, రుత్విక బృందం శైవ సంప్రదాయరీతిలో నిర్వహించింది. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నరసింహమూర్తి, ఈవో ఏపూరి భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కశర్మ, ఏఈవోలు ప్రతాప నవీన్‌కుమార్‌శర్మ, గజ్వేల్లి రమేష్‌బాబు, రఘు, జూశెట్టి క్రిష్ణ, పర్యవేక్షకులు దీరావత్ రామరావునాయక్, రాజన్‌బాబు, వాసం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నిత్య కైంకర్యాలు గురువారం పాంచారాత్రగమశాస్త్ర రీతిలో వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయ నైరుతి దిశలో అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు, వజ్రవైడూర్యాలతో దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకులు గజవాహన సేవలో తీర్చిదిద్ది వేద మంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ సేవోత్సవం చేపట్టారు. ఉత్సవమూర్తులను కల్యాణ మండపంలో అధిష్టింపజేసి, విశ్వక్సేనుడి తొలిపూజలతో కల్యాణతంతు కొనసాగింది. ప్రభాతవేళ గర్భాలయంలో స్వామిఅమ్మవారలను సుప్రభాత సేవతో మేల్కొల్పిన అర్చకులు నిజాభిషేకం, నిత్యార్చనలు నిర్వహించారు. కొండపైన శివాలయంలో శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి నిత్య పూజలు, యాగశాలలో నిత్య రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ. 23,20733ల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు.

ఎమ్మెల్సీ పోలింగ్ 94.98శాతం


నల్లగొండలోని ఎన్జీ కళాశాల సమీపంలో టెంట్లు వేసుకున్న అభ్యర్థుల మద్దతుదారులు

(5వ పేజీ తరువాయి)

బరిలో నిలవగా, పూల రవీందర్ బీసీ సంఘాలు, బహుజనసంఘాల అభ్యర్థిగా పోటీచేశారు. ఈ నియోజకవర్గం ఏర్పాటైనప్పటి నుంచి మొదటి మూడు ఎన్నికల్లో యూటీఎఫ్, పీఆర్‌టీయూ మధ్యే ప్రధాన పోరు సాగింది. మొదటి ఎన్నికలో చుక్కా రామయ్యకు యూటీఎఫ్ సహా అన్ని వామపక్ష సంఘాలు మద్దతివ్వగా, ఆయన పీఆర్‌టీయూ అభ్యర్థి ధర్మారెడ్డిపై గెలిచారు. ఆతర్వాత 2013 ఎన్నికలో పీఆర్‌టీయూ నుంచి రవీందర్ గెలవగా, ఆయనకు యూటీఎఫ్ అభ్యర్థి నారాయణ పోటీ ఇచ్చారు. 2019లో యూటీఎఫ్ అభ్యర్థి నర్సిరెడ్డి గెలవగా, పీఆర్‌టీయూ అభ్యర్థి పూల రవీందర్ పోటీ ఇచ్చారు. ఈసారి హోరాహోరీగా పోరుసాగడంతో బహుముఖ పోటీలో ఎవరు గెలుస్తారు? ఎవరు చివరివరకు పోటీ ఇస్తారనే అంశం ఆసక్తికరంగా మారింది.

ఆ ఓట్లు ఎవరికి దక్కితే వారిదే విజయం!

ఉపాధ్యాయ సంఘాలు హోరాహోరీగా పోరాడిన నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గంలో అభ్యర్థుల నడుమ బలమైన పోటీ కొనసాగింది. మొత్తం 19 మంది అభ్యర్థులు పోటీచేసిన ఈ నియోజకవర్గంలో పింగళి శ్రీపాల్‌రెడ్డి (పీఆర్‌టీయూటీఎస్), అలుగుబెల్లి నర్సిరెడ్డి (సిట్టింగ్ ఎమ్మెల్సీ యూటీఎఫ్), పూలరవీందర్ (మాజీ ఎమ్మెల్సీ బీసీ జేఏసీ), గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి (టీపీసీసీ అధికారప్రతినిధి, టీపీఆర్‌టీయూ), పులి సర్వోత్తంరెడ్డి (బీజేపీ), సుందర్‌రాజ్‌యాదవ్‌కు మొదటి ప్రాధాన్య ఓట్లు ఎక్కువగా పోలైనట్లు ఉపాధ్యాయవర్గాల్లో చర్చ సాగుతోంది. అన్ని జిల్లాల్లో మొదటి ప్రాధాన్య ఓట్లు వారి సంఘం బలపరచిన అభ్యర్థికే వస్తాయని దాదాపు మొదటి ప్రాధాన్య ఓట్లతోనే గెలుస్తామని పీఆర్‌టీయూ సంఘం నాయకులు ధీమా వ్యక్తం చేస్తుండగా, తమ సంఘం సంప్రదాయ ఓటింగ్‌తో పాటు నిజాయితీగా ఉపాధ్యాయ సమస్యలపై స్పందించినేతగా తమ అభ్యర్థికే విజయం దక్కుతుందని యూటీఎఫ్ నాయకులు చెబుతున్నారు. బహుజన, బీసీ వాదంతో గెలుపు తమకే దక్కుతుందని, బీసీ, బహుజనుల్లో సానుకూల ఓటింగ్ కొనసాగిందని, మొదటి ప్రాధాన్య ఓట్లతోనే గెలవబోతున్నామని పూల రవీందర్‌కు మద్దతు ఇచ్చిన బీసీ, బహుజన సంఘాలు పేర్కొంటున్నాయి. టీపీఆర్‌టీయూ నేతలు సైతం గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలు, వ్యాయామ, భాషా పండితులు, ఆదర్శ పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ కాలేజీల ఉపాధ్యాయ ఓట్లలో తమకే గణనీయంగా వచ్చాయని, హైస్కూల్ టీచర్లలోనూ తమ వాటా ఓట్లు తమకు పడ్డాయని, గెలుపు తమ అభ్యర్థి హర్షవర్ధన్‌దేనని పేర్కొంటుంటే, ఈ వర్గాల ఓట్లతో పాటు మొత్తం నియోజకవర్గంలో జాతీయవాద భావజాలమున్న ఉపాధ్యాయులంతా తమకే ఓటేశారని, గెలుపు తనదేనని బీజేపీ శిబిరం చెబుతోంది. మొత్తంగా అత్యంత హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికలో మొదటి ప్రాధాన్య ఓట్లలోనే కోటా ఓటు సాధ్యం కాదని, ద్వితీయ ప్రాధాన్య ఓట్లే గెలుపును నిర్ణయిస్తాయని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

- మొత్తం ఓట్లలో సగానికిపైగా ఓట్లు హైస్కూల్ విద్యాసంస్థలు, ఆపై ఇంటర్, డిగ్రీ, యూనివర్శిటీ విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులు ఉండగా, మిగిలిన సగం ఓట్లు కేజీబీవీలు, గురుకులాలు, ప్రైవేట్ టీచర్లు, ఆశ్రమ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలలో దాదాపు సగం ఓట్లున్నాయి. హైస్కూల్, ఆపై స్థాయి విద్యాసంస్థల్లోని ఓటర్లలో సంఘాల ప్రభావంతో పాటు, అభ్యర్థుల చరిష్మాతో దాదాపుగా ప్రధాన అభ్యర్థులందరికీ సమంగా ఓట్లు వచ్చాయని అంచనా వేస్తున్నారు. మిగిలిన ఓట్లలో ఎక్కువగా ఎవరికి పడితే వారే విజయం సాధించే అవకాశాలు ఉన్నాయని, ఈ ఓట్ల కోసం ప్రధాన అభ్యర్థులు చివరి నిమిషం వరకు ప్రయత్నాలు చేయడమే అందుకు నిదర్శనమని, ఓటర్ల తీర్పే విజేతను నిర్ణయిస్తుందని ఉపాధ్యాయవర్గాల్లో విశ్లేషణ నడుస్తోంది. వీటితో పాటు గత ఎన్నికలకు భిన్నంగా ఈ ఎన్నికలో డబ్బు, దావత్‌ల ప్రభావం కూడా మితిమీరందని ఉపాధ్యాయవర్గాల్లో ఆందోళన వ్యక్తమయింది. అనారోగ్యకరమైన వాతావరణాన్ని మేధావి వర్గంలో చొప్పించారని, ఈ ప్రభావం ఓటర్లను సైతం ఇబ్బందికి గురిచేసిందని, గెలుపోటములను డబ్బు పంపిణీ ప్రభావితం చేసిందనే అంచనా కనిపిస్తోందని ఉపాధ్యాయవర్గాల్లో చర్చ సాగుతోంది.

2019 కంటే స్వల్పంగా పెరిగిన ఓట్ల శాతం

జిల్లా	2019 ఓట్లు	పోలైన ఓట్లు (శాతం)	2025 ఓట్లు	పోలైన ఓట్లు (శాతం)
నల్లగొండ	3859	3583 (92.84)	4683	4433 (94.66)
సూర్యాపేట	2183	2016 (92.34)	2664	2530 (94.97)
యాదాద్రి	1320	1223 (92.65)	984	950 (96.54)
మొత్తం	7362	6822 (92.66)	8331	7913 (94.98)

పోలింగ్ కేంద్రం	బూత్ నంబర్	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
నల్లగొండ జిల్లా				
నల్లగొండ	164	378	356	94.18
నల్లగొండ	165	421	396	94.06
నల్లగొండ	166	541	509	94.09
నల్లగొండ	167	600	555	92.50
తిప్పర్తి	168	44	42	95.45
కనగల్	169	28	28	100.00
నార్కెట్‌పల్లి	170	62	59	95.16
చిట్యాల	171	103	101	98.06
శాలిగౌరారం	172	68	60	88.24
నకిరేకల్	173	199	197	98.99
కేతేపల్లి	174	53	50	94.34
కట్టంగూరు	175	68	68	100.00
మునుగోడు	176	58	57	98.28
చండూరు	177	68	67	98.53
నాంపల్లి	178	33	33	100.00
మర్రిగూడ	179	67	66	98.51
గట్టుప్పల	180	21	21	100.00
మర్రిగూడ	181	355	336	94.65
మర్రిగూడ	182	456	439	96.27
దామరచర్ల	183	56	54	96.43
అడవిదేవులపల్లి	184	8	8	100.00
నిడమనూరు	185	49	47	95.92
త్రిపురారం	186	77	75	97.40
హాలియా	187	91	86	94.51
తిరుమలగిరి(సాగర్)	188	42	39	92.86
వేములపల్లి	189	45	40	88.89
మాడ్గులపల్లి	190	32	30	93.75
పెద్దవూర	191	103	93	90.29
దేవరకొండ	192	221	207	93.67
కొండమల్లేపల్లి	193	84	80	95.24
పీ.ఏ.పల్లి	194	35	32	91.43
గుండ్లపల్లి	195	55	52	94.55
చందంపేట	196	24	16	66.67
నేరేడుగొమ్ము	197	12	12	100.00
చింతపల్లి	198	87	86	98.85
గుర్రంపోడు	199	26	25	96.15
గుడిపల్లి	200	12	11	91.67
మొత్తం	-	4682	4433	94.66

పోలింగ్ కేంద్రం	బూత్ నంబర్	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
యాదాద్రిభువనగిరి జిల్లా				
భువనగిరి	124	209	204	97.61
బీబీనగర్	125	26	25	96.15
బొమ్మలరామారం	126	6	6	100.00
తుర్కపల్లి	127	13	12	92.31
యాదగిరిగుట్ట	128	67	64	95.52
ఆలేరు	129	97	93	95.88
గుండాల	130	18	18	100.00
ఆత్మకూరు(ఎం)	131	46	43	93.48
మోత్కురు	132	70	67	95.71
అడ్డగూడూరు	133	18	17	94.44
మోటకొండూరు	134	26	25	96.15
రాజపేట	135	46	46	100.00
చౌటుప్పల్	136	106	103	97.17
పోచంపల్లి	137	48	46	95.83
నారాయణపూర్	138	50	49	98.00
రామన్నపేట	139	59	57	96.61
వలిగొండ	140	79	75	94.94
మొత్తం	141	984	950	96.54

పోలింగ్ కేంద్రం	బూత్ నంబర్	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
సూర్యాపేట జిల్లా				
తిరుమలగిరి	141	59	56	94.92
తుంగతుర్తి	142	54	51	94.44
నూతనకల్	143	41	39	95.12
మద్దిరాల	144	29	29	100.00
ఆత్మకూర్(ఎస్)	145	52	50	96.15
అర్వపల్లి	146	23	23	100.00
నాగారం	147	23	23	100.00
సూర్యాపేట	148	991	935	94.35
నడిగూడెం	149	48	44	91.67
మునగాల	150	65	56	86.15
పెన్‌పహాడ్	151	52	49	94.23
గరిడేపల్లి	152	94	89	94.68
చిలుకూరు	153	102	97	95.10
కోదాడ	154	472	457	96.82
అనంతగిరి	155	25	24	96.00
హుజూర్‌నగర్	156	185	178	96.22
మఠంపల్లి	157	34	34	100.00
నేరేడుచర్ల	158	95	88	92.63
పాలకవీడు	159	22	20	90.91
చివ్వెంల	160	117	113	96.58
మోతె	161	48	44	91.67
మేళ్లచెర్వు	162	21	20	95.24
చింతలపాలెం	163	12	11	91.67
మొత్తం	-	2664	2530	94.97

ఎవరిధీమా వారిదే

అంతుచిక్కని ఉపాధ్యాయ ఓటర్ల నాడి

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి అభ్యర్థులు ఎవరికి వారే గెలుపు ధీమాలో ఉన్నారు. గెలుపు కోసం తీవ్ర స్థాయిలో శ్రమించారు. సూర్యాపేట జిల్లాలో 2,664 మంది ఓటర్లు ఉండగా 2,530 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. 94.97 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 19 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ప్రధాన పోటీ ఐదుగురు అభ్యర్థుల మధ్యే ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లానే కాకుండా ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లా నుంచి కూడా ఓటర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లాలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తే కొన్ని మండలాల్లో ఒక అభ్యర్థికి ఎక్కువ ఓట్లు వస్తే మరో మండడలంలో అదే అభ్యర్థికి తక్కువ ఓట్లు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా సంఘాలు బలంగా ఉన్న చోట మాత్రం వారు బలపర్చిన అభ్యర్థికే గంపగుత్తగా ఓట్లు పడ్డాయి. పీఆర్‌టీయూ టీఎస్ నుంచి శ్రీపాల్‌రెడ్డి, యూటీఎఫ్ బలపర్చిన అభ్యర్థిగా అల్గుబెల్లి నర్సిరెడ్డి, బహుజన సంఘాలు బలపర్చిన అభ్యర్థిగా పూల రవిందర్, బీజేపీ బలపర్చిన అభ్యర్థిగా పులి సరోత్తంరెడ్డి, కాంగ్రెస్ బలపర్చిన హర్షవర్ధన్ రెడ్డి మధ్యే పోటీ ఉందని ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఏ సంఘం బలపర్చని అభ్యర్థులకు కూడా పెద్దఎత్తున ఓట్లు పడినట్లు తెలుస్తోంది.

విందులు షరామామూలే

గతంలో ఎన్నడూ లేనంత పోటీ నెలకొంది. దీంతో అభ్యర్థులు ప్రతి 15మంది ఉపాధ్యాయ ఓటర్లకు ఓ వ్యక్తిని కేటాయించి విందు ఏర్పాటు చేశారు. అందరు ఉపాధ్యాయులు హాజరుకానప్పటికి వీలైనంత మేర విందులు ఏర్పాట్లు చేశారు. మహిళా ఉపాధ్యాయులకు బహుమతులు అందజేసినట్లు తెలుస్తోంది.

కీలకం కానున్న అధ్యాపకుల ఓట్లు

అధ్యాపకులు, ఓట్లు కీలకం కానున్నాయి. ప్రభుత్వ కళాశాలలో పనిచేసే రెగ్యులర్ లెక్చరర్లకే కాకుండా ప్రభుత్వ కళాశాలలో పనిచేసే గెస్ట్ లెక్చరర్లు, మోడల్ పాఠశాలలు, ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్‌లు, మైనార్టీ బీసీ, ఎస్సీ గురుకులాల్లో పనిచేసే లెక్చరర్లు, కేజీబీవీలో పనిచేసేవారి ఓట్లు కూడా కీలకం కానున్నాయి.

పాలకుల నిర్లక్ష్యమే ఎస్‌ఎల్‌బీసీకి శాపం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): పాలకుల నిర్లక్ష్యంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు తాగు, సాగునీరందించే ఎస్‌ఎల్‌బీసీకి శాపంగా మారిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫ్లోరైడ్ కారణంగా అనేక ఇబ్బందులకు గురవుతున్న నల్లగొండ జిల్లాలో 550గ్రామాలకు పైగా ప్రజలకు తాగునీరు, 4.30లక్షల ఎకరాలకు వ్యవసాయ భూములకు సాగునీరు అందే విధంగా ఉద్దేశించిన ఎస్‌ఎల్‌బీసీ సకాలంలో నిధులు విడుదల చేయక, కొన్నేళ్లుగా పట్టించుకోక పోవడంతో జిల్లా ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎస్‌ఎల్‌బీసీని అవహేళన చేసి మాట్లాడిందన్నారు. కేసీఆర్ పాలనలో పదేళ్లపాటు ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. దీంతో టన్నెల్ పనులకు గ్రహణం పట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభించేందుకు ప్రత్యేక యంత్రాలు ఏర్పాటు చేసినా అధికారులకు ముందుచూపు కొరవడడంతో ప్రమాదం సంభవించిందన్నారు. ముందుగా నీటి ఊటను అంచనా వేయకపోవడం, చాలాకాలంగా పనులు చేయకపోవడం వల్ల భూమి పొరల సామర్థ్యం క్షీణించడాన్ని పరీక్షించకపోవడంతో ప్రాణనష్టానికి దారితీసే పరిస్థితులు తలెత్తాయన్నారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి ఉన్నారు.

జాతీయస్థాయి పోలీస్ కబడ్డీ పోటీలకు ఎంపిక


దారమళ్ల వంశీ

నేరేడుచర్ల, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి పోలీస్ కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన దారమళ్ల వంశీ ఎంపికయ్యారు. వంశీ తెలంగాణ స్పెషల్‌పోలీస్, 12వ బెటాలియన్, నల్గొండలో పని చేస్తున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో వంశీ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మార్చి 2 నుంచి 6వ తేదీ రకు పంజాబ్ రాష్ట్రంలో జరుగనున్న జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు తరుపున ఆడనున్నారు.

దుకాణాల్లో ఆహార భద్రత అధికారుల తనిఖీలు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లిలోని పలు కిరాణ దుకాణాల్లో ఆహార భద్రత అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ జోనల్ అధికారి జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ పి. స్వాతి గురువారం తనిఖీలు నిర్వహించారు. కిరాణ దుకాణాల్లో అమ్మే ఆహార పదార్థాలు నాణ్యత లేమితో ఉండడం గమనించాలని వినయోగదారులకు సూచించారు. నాణ్యమైన, బ్రాండెడ్ వస్తువులు, ముఖ్యంగా ఆహార పదార్థాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా మ్యానుఫ్యాక్చర్ డేట్, ఎక్స్‌పైర్ డేట్ చూసి కొనుగోలు చేయాలని, బ్రాండెడ్ సరుకులు కొనుగోలు చేయాలని సూచించారు. పట్టణంలోని పలు దుకాణదారులు ఫుడ్ సేఫ్టీ లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్నారని, నోటీసులు జారీ చేస్తున్నామన్నారు.

జీఎడవల్లిలో రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

కనగల్, ఫిబ్రవరి 27: (ఆంధ్రజ్యోతి): మండలంలోని జీఎడవల్లి గ్రామంలో శనివారం హైదరాబాద్ నానక్‌రాంగూడ శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యుడు నేలంటి రవి తెలిపారు. నేలంటి కోటయ్య జ్ఞాపకార్థం నిర్వహించే కంటి వైద్యశిబిరానికి కంటి సమస్యలు ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్యశిబిరానికి హాజరయ్యే వారు ఆధార్‌కార్డు జీరాక్స్ కాపీని తీసుకొని సూచించారు.

మూడు స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయం : గంగిడి

మర్రిగూడ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలవడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. ఆయన వెంట ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, నాయకులు శ్రీనివాసరావు, రాజేందర్‌నాయక్, రవీందర్‌రావు, రమణ ఉన్నారు.

దరఖాస్తుల గడువు పెంపు

శాలిగౌరారం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలం వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల దరఖాస్తు గడువును మార్చి 10వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ తెలిపారు. 6వ తరగతికి 100 సీట్లు, ఇతర తరగతులకు ఖాళీగా ఉన్న సీట్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

డిండిలో హరీ్‌శరావుకు ఘనస్వాగతం

డిండి, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఇన్‌లెట్‌లో జరిగిన ప్రమాదాన్ని పరిశీలించేందుకు దోమలపెంటకు హైదరాబాద్ నుంచి దోమలపెంటకు బయలుదేరిన మాజీ మంత్రి హరీ్‌శరావుకు డిండి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మా జీ మంత్రి జగదీ్‌శరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, కంచర్ల భూ పాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, గొంగిడి సునీత, బొల్లం మల్లయ్యయాదవ్, నాయకులు బీల్యానాయక్, కిషన్‌నాయక్, రాజినేని వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, గిరమోని శ్రీను, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, గుర్రం సురేష్, పున్నం లింగమయ్య, రషీద్, బాషిద్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

ఆహ్లాదం కనుమరుగు


ఉదయసముద్రం రిజర్వాయర్

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉదయసముద్రం
- విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్న యువకులు
- వాకింగ్‌కు వెళ్లే వారికి ఇబ్బందులు
- పెట్రోలింగ్, పోలీస్ నిఘా పెంచాలని స్థానికుల డిమాండ్

నల్లగొండ క్రైం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): పర్యాటకానికి, చారిత్రకు సంపదకు, ఆహ్లాద వాతావరణానికి, స్వేచ్ఛా వాయువులకు నిలయమైన ఉదయసముద్రం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. అనునిత్యం పర్యాటకులు, పట్టణవాసులతో సందడిగా ఉండే ఉదయసముద్రం రోజురోజుకూ ఆకతాయులకు నిలయంగా మారుతోంది. ప్రతీ రోజూ వందలాది మంది ప్రజలు ఉదయసముద్రాన్ని చూసేందుకు, చెరువు కట్టపై ఉత్సాహంగా గడుపుతూ కుటుంబసభ్యులతో ఫొటోలు, సెల్ఫీలు దిగుతుంటారు. మరి కొంత మంది అల్పాహారాన్ని సైతం తెచ్చుకుని ఉదయసముద్రం కట్టపై కుటుంబసమేతంగా కబుర్లు చెప్పుకుంటూ గడుపుతుంటారు. యువకుల ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్‌తో పాటు ఆకతాయిల వ్యవహార తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది యువకులు ద్విచక్ర వాహనాలపై ఉదయసముద్రం కట్టపై వేగంగా వెళ్తూ యువతులు, మహిళలపై కామెంట్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే మద్యం ప్రియులు విచ్చలవిడిగా మద్యం, సిగరెట్ తాగుతుండటంతో పాటు ప్రేమికులకు కూడా అడ్డాగా మారిందని పలువురు పేర్కొంటున్నారు. పర్యాటక, ఆహ్లాద కేంద్రానికి నిలమైన ఉదయసముద్రం కొంత మంది ఆకతాయిల తీరుతో విమర్శలకు గురవుతోంది. ప్రస్తుతం ఎస్ఎల్‌బీసీ లెఫ్ట్ కెనాల్ నుంచి ఉదయసముద్రానికి నీరు భారీగా వస్తుండటంతో ఉదయసముద్రం నిండు కుండలా మారింది. దీంతో పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉండడంతో పోలీసు నిఘా, పెట్రోలింగ్ పెంచి ఆకతాయిలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.


ప్రాజెక్టుపైనే అసాంఘిక కార్యకలాపాలు

నల్లగొండ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న ఉదయసముద్రం పాజెక్టు కట్టపై అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ప్రతీ రోజూ ఉదయం నుంచి రాత్రి వరకూ నిత్యం వందలాది మంది పర్యాటకులు సందర్శిస్తుంటారు. అయితే పర్యాటకులను పట్టించుకోకుండా ఎంతో మంది ప్రాజెక్టుపైనే మద్యం తాగడం, విచ్చలవిడిగా వ్యవహరించడంతో పాటు పేకాట, సిగరెట్, గంజాయి బ్యాచ్‌లు వస్తూ పర్యాటకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మంద్యం తాగి అక్కడే సీసాలు పగులగొట్టుతుండటంతో ఎంతో మంది పర్యాటకుల వాహనాలు దెబ్బతినడంతో పాటు పలువురికి గాయాలైన సందర్భాలు ఉన్నాయి. ప్రాజెక్టుపైకి వాకింగ్ కోసం వెళ్లే వారికి కూడా ఈ ఆకతాయిల, అసాంఘిక కార్యకలాపాల పట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ప్రాజెక్టుపైకి వచ్చే ప్రేమికులను లక్ష్యంగా చేసి వారి వీడియోలు, ఫొటోలను తీసి బెదిరింపులకు పాల్పడి వారి నుంచి బంగారం, నగదు, విలువైన వస్తువులను చోరీ చేసిన వారిని నల్లగొండ టూటౌన్ పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అయినా కానీ ప్రస్తుతం అదే తీరు కొనసాగుతుండటం గమనార్హం.

అధికారుల గది తాళాల ధ్వంసం..

ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసి రెండు రూంల తాళాలు, కిటికీల ను సైతం పగులగొట్టి ఆకతాయిలు తమకు స్పాట్‌గా మార్చుకుని వికృతానందం పొందుతున్నారు. ఆ రూంలలో సిగరెట్లు, మందు తాగడం, రూములలోనే సీసాలను ధ్వంసం చేస్తున్నారు. మరికొంత మంది యువకులు డ్యాం సేఫ్టీ కోసం ఏర్పాటు చేసిన తలుపుల పైకి ఎక్కి ప్రాజెక్టు గేట్లను, గేట్లను తెరిచేందుకు ఉపయోగించే మీటర్లను సైతం ధ్వంసం చేస్తున్నారు. ఇకపోతే ప్రాజెక్టును పరిశుభ్రంగా ఉంచాలి. ప్రాజెక్టు గేట్ల నుంచి నల్లగొండ రోడ్డు వైపు వచ్చే పాతరోడ్డు మార్గంలో అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్లు ప్రజలు, వ్యవసాయదారులు ఆరోపిస్తున్నారు. పోలీసులు పెట్రోలింగ్ నిఘా పెంచి ప్రాజెక్టు ఖ్యాతిని కాపాడాలని పలువురు కోరుతున్నారు.

ఆకతాయిలకు అడ్డుకట్ట వేయాలి



ఉదయసముద్రం ప్రాజెక్టుపై, పరిసర ప్రాంతాల్లో ప్రజలు, పర్యాటకులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఆకతాయిలకు అడ్డుకట్టవేయాలి. నల్లగొండ నుంచి పాత రోడ్డు మార్గం గుండా వెళ్లే సమయంలో ఎప్పుడు చూసినా మద్యం తాగుతూ యువకులు అధిక సంఖ్యంలో ఉంటున్నారు. ఎవరైనా ఇదేంటని ప్రశ్నిస్తే వారిని దూషించడంతో పాటు దాడి చేసేందుకు కూడా వెనుకాడడం లేదు. గేట్లు తెరిచే వద్ద ఉన్న రూంల వద్ద నిత్యం యువకులు ఉండటంతో పాటు గేట్ల పైకి ఎక్కి ఫొటోలు దిగుతూ ప్రమాదకరంగా వ్యవహరిస్తున్నారు. పోలీసులు నిఘా పెంచి ప్రాజెక్టు విశిష్టతను కాపాడాలి.

\- పెద్ది గోవర్ధన్, చందనపల్లి

ప్రాజెక్టుపై నిఘా,పెట్రోలింగ్ పెంచుతాం



ఉదయ సముద్రం ప్రాజెక్టుపై మద్యం, సిగరెట్, గంజాయి, పేకాటతో పాటు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఉదయసముద్రం, పరిసర ప్రాంతాల్లో ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు పెట్రోలింగ్‌తో పాటు నిఘా పెంచుతాం. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. ప్రజా రక్షణే పోలీస్‌శాఖ ప్రథమ లక్ష్యం. అక్కడ ఎవరైనా ఇలాంటి చర్యలు చేస్తే పోలీస్‌శాఖకు ఫిర్యాదు చేయాలి.

\- కొలను శివరాంరెడ్డి, డీఎస్పీ, నల్లగొండ

కొండపాకగూడెం చెరువుకు నీళ్లు

సొంతంగా వరద కాలువ తవ్వుకున్న రైతులు


కొండపాకగూడెం చెర్వులోకి చేరిన బీ.వెల్లెంల రిజర్వాయర్ నీరు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండపాకగూడెం గ్రామం బీ.వెల్లెంల రిజర్వాయర్‌కు 4 కిలోమీటర్ల దూరంలో ఉంది. వాస్తవానికి రిజర్వాయర్ ఎడమకాల్వ నుంచి డీపీ ద్వారా కొండపాకగూడెం చెరువుకు నీరందించాల్సి ఉంది. కానీ కాల్వల భూ సేకరణ ప్రక్రియ పూర్తికాలేదు. కానీ ఈలోగా రైతుల కోరిక మేరకు ఉదయసముద్రం ప్రాజెక్టు అధికారులు ఎడమకాల్వకు నీటిని విడుదల చేశారు. డీపీ లేని కారణంగా కొండపాకగూడెం చెరువుకు నీరు చేరేందుకు అవకాశం లేదు. చెరువులోకి నీరు చేరాలంటే ఇద్దరు రైతులు సహకరించాల్సి ఉంది. కానీ వాళ్ల పంట పొలాల నుంచి వరద కాల్వ తవ్వేందుకు ససేమిరా అన్నారు. దీంతో రైతులు ప్రత్యామ్నాయ మార్గాన్ని గుర్తించారు. సుమారు రూ.60వేలు ఖర్చుచేసి ఎక్స్‌కవేటర్‌తో రాత్రింబవళ్లు పనిచేయించి వరద కాల్వను పూర్తిచేయించారు. దంతో కొండపాకగూడెం ఊర చెరువుకు నీటిని అందించారు. ఎండిపోతున్న పంటలకు జీవం పోసుకున్నారు.

కట్టంగూరు గట్టుప్పల్ శతశాతం శాలి గౌరారం అత్యల్పం

● ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



నార్కట్‌పల్లిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి, నకిరేకల్ ఓటేసి సిరా చూపుతున్న టీచర్లు

మర్రిగూడ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలంలో 67 మందికి 66మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయులు ఓటేశారు. మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల సరళిని ఆర్డీవో శ్రీదేవి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రంలో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఓటింగ్ సమయంలో విద్యుత్‌కు అంతరాయం కలగడంతో స్పందించిన ఆర్డీవో విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు.

నార్కట్‌పల్లి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నార్కట్‌పల్లిలో ప్రశాంతంగా ముగిసింది. 95.16శాతం ఓటింగ్ నమోదైంది. మొత్తం 62 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 59మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఎస్ఐ క్రాంతికుమార్ పర్యవేక్షణలో పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటైంది. తహసీల్దార్ ఎల్.వెంకటేశ్వర్‌రావు, ఆర్ఐలు తరుణ్, భవాని పోలింగ్ తీరును పరిశీలించారు.

నాంపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. మొత్తం నాంపల్లి మండలంలో 33 ఓట్లుండగా, అందులో 29 మంది పురుషులు, నలుగురు మహిళలు ఉండగా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని చండూర్ ఆర్డీవో శ్రీదేవి పరిశీలించి ఎన్నికల సరళిని తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలని ఎన్నికల అధికారులకు సూచించారు. స్థానిక తహసీల్దార్ దేవాసింగ్, ఆర్ఐ దయాకర్‌రెడ్డి, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల: చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 98శాతం పోలింగ్ నమోదయినట్లు తహసీల్దార్ కృష్ణనాయక్ తెలిపారు. 103 ఓట్లకు 102 పోలైనట్లు తెలిపారు. ఉదయం నుంచి మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం తర్వాత ఊపందుకుంది. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు పోలింగ్‌తీరును పరిశీలించారు.

కేతేపల్లి: కేతేపల్లిలో నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం ప్రారంభమైన పోలింగ్‌కు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు ఒక్కొక్కరుగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 94.33శాతం పోలింగ్ నమోదైంది. సెక్టోరల్ అధికారి, కేతేపల్లి తహసీల్దార్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి పర్యవేక్షించారు.

శాలిగౌరారం: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగిన ఎన్నికల్లో శాలిగౌరారంలో 93శాతం ఓటింగ్ నమోదైందని సెక్టోరియల్ అధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు. మొత్తం 65ఓటర్లకు 60మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాలిగౌరారం ఎస్ఐ డి.సైదులు బందోబస్తు నిర్వహించారు.

నకిరేకల్: నకిరేకల్ జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 202 ఓట్లకు 197 మంది ఉపాధ్యాయులు ఓటు వేయగా 97.52శాతం ఓటింగ్ నమోదైంది.

మునుగోడు: మునుగోడు హైస్కూల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఈపోలింగ్ కేంద్రాన్ని చండూరు ఆర్డీవో శ్రీదేవి సందర్శించారు. ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

గట్టుప్పల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): గట్టుప్పల్ మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మొత్తం ఓట్లు 21 ఉండగా, పురుషులు 13, స్త్రీలు ఎనిమిది మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాన్ని చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ రాములు, ఎస్ఐ వెంకట్‌రెడ్డి సందర్శించారు.

కట్టంగూరు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు కట్టంగూరులో ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 68మంది ఉపాధ్యాయ ఓటర్లుండగా, 68మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును ఉపయోగించుకోవడంతో 100శాతం పోలింగ్ నమోదైంది. 13 మంది మహిళలు, 55 మంది పురుష ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ గుగులోతు ప్రసాద్ తెలిపారు.

ప్రాజెక్టు పనులు నిలిపేస్తే సహించం



సమావేశంలో మాట్లాడుతున్న బండా శ్రీశైలం

మునుగోడు, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో జరిగిన దుర్ఘటన పేరుతో ప్రభుత్వం ఆ ప్రాజెక్ట్ పనులను ని లిపివేసే కుట్రలను చేస్తే సహించమని సీపీఎం రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండా శ్రీశైలం అన్నారు. మునుగోడు పట్టణంలోని అమరవీరుల స్మారక భవనంలో గురువారం నిర్వహించిన సీపీఎం రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. జరిగిన ఘటనపై ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్ర అభ్యంత రం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రధానంగా పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయకపోవటమే ఇందుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు. చేశారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు సాగర్ల మల్లేష్, వేముల లింగస్వామి, మిర్యాల భరత్‌కుమార్, వరికుప్పల ముత్యాలు, యాట యాదయ్య, వెంకన్న, యాసరాణి శ్రీను పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు


సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

మునుగోడు రూరల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని కొరటికల్ గ్రామంలో బుధవారం రాత్రి కొరటికల్ గ్రామంలో 2000-2001 బ్యాచ్‌తో పాటు జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు చేసిన నృత్యాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రామస్థులు ఐతరాజు రేణుక, రాములు, ఆనంద్, ఖలీల్, తలారి రాధిక, చిలుక రాజు యాదగిరి, మందుల స్వామి, ఐతవోలు స్వామి, ఐతరాజు శ్రీశైలం, మాలిగ యాదయ్య, మాలిగ రవి, అంజయ్య, రొమ్ముల రవి, లింగస్వామి, సురేష్, పరంధాములు, వెంకన్న, కుమారస్వామి పాల్గొన్నారు.



వైభవంగా శివపార్వతుల కల్యాణం


నకిరేకల్‌లో స్వామివారి కల్యాణ తంతును నిర్వహిస్తున్న అర్చకులు

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్): మహాశివరాత్రిని పురస్కరించుకొని జిల్లాలోని పలు మండలాల్లో శివపార్వతుల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. పలు ఆలయాల్లో అన్నదానం చేశారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవం కాలంలో స్వామి వారికి అన్నాభిషేకం చేశారు.

● కేతేపల్లి మండలం భీమారం గ్రామంలోని ఉమామహేశ్వర వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారీ శివుడి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన శివపార్వతుల కల్యాణ వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని పూజలు చేశారు.

● కట్టంగూరు మండల కేంద్రంలోని శివాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాణాన్ని పూజారులు నర్సింహ్మాచారి, బ్రహ్మం, పెండ్యాల శివప్రసాద్, విక్రమాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం పూజల్లో పాల్గొన్నారు.

● శాలిగౌరారం మండలంలోని వల్లాల, చిత్తలూరు, బైరవునిబండ, శాలిగౌరారం, గురజాల, అడ్లూర్ గ్రామాల్లోని శివాలయాల్లో శివపార్వతుల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.

● నార్కట్‌పల్లి మండల వ్యాప్తంగా బుధవారం రాత్రి ఊరూరా శివ కల్యాణాలు జరిగాయి. లింగోద్భవ మహాకాలంలో లింగాకారానికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. నార్కట్‌పల్లిలోని పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయం, సిద్ధి రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రాత్రి శివపార్వతుల కల్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డిగూడెంలో పాదం గుడిలో కల్యాణం చేశారు.

● మర్రిగూడ మండలకేంద్రంలో భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. ఆలయ పూజారులు పూజలు నిర్వహించారు. చెరుకు శ్రీరాములుగౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

● కేతేపల్లి మండలం ఇనుపాముల పచ్చల పార్వతీసోమేశ్వరాలయం, కేతేపల్లి శంభులింగేశ్వర స్వామి దేవాలయం, గుడివాడ రాజరాజేశ్వరీ దేవాలయం, తుంగతుర్తి కాశీవిశ్వేరస్వామి దేవాలయాల్లో శివరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఇనుపాములలో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం-పుష్ప దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు.

● నల్లగొండ పట్టణంలోని ముశంపల్లిరోడ్డులో గల మారుతీ మందిరంలో పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవం కాలంలో స్వామి వారికి అభిషేకాలు చేశారు. నేతపురం శ్రీసీతారామ భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు.



కనగల్‌లో స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

● కనగల్ మండలకేంద్రంలోని బండిరామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణాన్ని ప్రధాన అర్చకుడు పి. శంకరశర్మ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు.

● నల్లగొండ మండలంలోని కంచనపల్లి శివాలయంలో అన్నదానం చేశారు.

మునుగోడులోని శివరామక్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు ముగిశాయి. చివరిరోజు పూర్ణాహుతి హోమం, మంత్రపుష్పం నిర్వహించారు.

● నకిరేకల్‌లో రామలింగేశ్వరస్వామి దేవాలయంలో పార్వతి సహిత రామలింగేశ్వరస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నేసిన తలపాగాను ఊరేగింపుగా దేవాలయానికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు పాల్గొన్నారు.





నల్లగొండలో ఓటేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు

ఎమ్మెల్సీ పోలింగ్ 94.98శాతం

» మధ్యాహ్నానికి 79శాతం నమోదు » గతలో కంటే పెరిగిన పోలింగ్ శాతం
» 3న కౌంటింగ్‌కు సన్నాహాలు » రెండో ప్రాధాన్య ఓట్లే కీలకమంటున్న విశ్లేషణలు

శాసనమండలి నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి జిల్లాలో సాయంత్రం 4.30గంటలోపు అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగిసింది. పోలింగ్ ముగిసే సమయానికి ఉమ్మడి జిల్లాలో 94.98శాతం పోలింగ్ నమోదైంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 8,331 ఓటర్లకు 7,913 ఓట్లు పోలయ్యాయి. యాదాద్రి జిల్లాలో 950 ఓట్లు, నల్లగొండ జిల్లాలో 4,433 ఓట్లు, సూర్యాపేట జిల్లాలో 2,530 ఓట్లు పోలయ్యాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.
- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

ఉమ్మడి జిల్లాలో మధ్యాహ్నానికే భారీగా ఓట్లు పోలయ్యాయి. ఉదయం 10గంటలకు ఉమ్మడి జిల్లాలో 18.01శాతం, 12గంటలకు 51.50శాతం ఓట్లు పోలయ్యాయి. మధ్యాహ్నం 2 గంటలకు 79.03 శాతం ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ ముగిసే సమయానికి 94.98శాతం ఓట్లు పోలయ్యాయి. నల్లగొండ జిల్లాలో 94.66 శాతం,సూర్యాపేట జిల్లాలో 94.97శాతం, యాదాద్రిజిల్లాలో 96.54 శాతం ఓట్లు పోలయ్యాయి.

2019 కంటే పెరిగిన పోలింగ్ శాతం

ఉపాధ్యాయ నియోజకవర్గానికి 2019లో జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 92.66శాతం పోలింగ్ నమోదు కాగా, ఈ ఎన్నికల్లో స్వల్పంగా పెరిగి 94.98శాతం పోలింగ్ నమోదైంది. 2019 లో ఉమ్మడిజిల్లాలో 7,362ఓట్లకు 6,822 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 92.66 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో 8,331 ఓట్లకు 7,913 ఓట్లు పోలయ్యాయి. 94.98శాతం పోలింగ్ నమోదైంది.

పోలింగ్‌ను పరిశీలించిన కలెక్టర్లు, ఎస్పీలు, సంఘాల నేతలు

ఉమ్మడి జిల్లాలో గురువారం ఉదయం 8 గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా, ఉపాధ్యాయ ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. పోలింగ్ సరళిని, పోలింగ్ తీరును నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టరేట్‌లోని ఎన్నికల కౌంటర్ నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా వరంగల్, ఖమ్మం, సహా అన్ని జిల్లాల్లో పరిస్థితి ని పరిశీలించి సమీక్ష నిర్వహించారు. నల్లగొండ పట్టణంలోని పోలింగ్ ..కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఎస్పీ శరత్‌చంద్రపవార్ సైతం నల్లగొండలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి భద్రతపై పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. అదేవిధంగా పోలింగ్ సరళిని యాదాద్రి, సూర్యాపేట జిల్లాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పరిశీలించారు.

రెండోసారి తలపడుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి, పూల రవీందర్

ఈ ఎన్నికలో పోటాపోటీగా తలపడ్డ నేతల్లో సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్ గత ఎన్నికల్లోనూ తలపడ్డారు. 2019 ఎన్నికల్లో వీరిద్దరే ప్రధాన ప్రత్యర్థులు కూడా. 2013 ఎన్నికల్లో పీఆర్‌టీయూ మద్దతుతో పూల రవీందర్ అప్పటి యూటీఎఫ్ అభ్యర్థి నాగెళ్ల నారాయణపై గెలుపొందారు. 2019 ఎన్నికలకు వచ్చేసరికి పీఆర్‌టీయూ నుంచి మరోసారి పూలరవీందర్ బరిలో నిలవగా, బీఆర్‌ఎస్ సైతం ఆయనకు అధికారికంగా మద్దతు ప్రకటించింది. ఆ ఎన్నికలో యూటీఎఫ్ అభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి తలపడగా, నర్సిరెడ్డి గెలుపొందారు. తాజాగా, జరిగిన ఎన్నికలోనూ నర్సిరెడ్డి మరోసారి యూటీఎఫ్ అభ్యర్థిగా..

- మిగతా 7వ పేజీలో...

బ్యాలెట్లు భద్రంగా స్ట్రాంగ్ రూమ్‌లో..

నియోజకవర్గంలోని మొత్తం 200 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగిశాక పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో అధికారులు బ్యాలెట్ బాక్సులకు సీల్ వేశారు. ఈ బాక్సులన్నింటినీ అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి ప్రత్యేక వాహనాల్లో కట్టుదిట్ట పోలీస్‌బలగాల భద్రత నడుమ నల్లగొండలోని స్టేట్‌వేర్ హౌసింగ్ గోదాములకు గురువారం రాత్రికే తరలించారు. ఈనెల 3న కౌంటింగ్‌కు ఇప్పటికే సన్నాహాలు పూర్తయ్యాయి. కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర బలగాలతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ఆర్మ్‌డ్ రిజర్వ్ బలగాలతో భారీ భద్రత ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.


జిల్లా	మొత్తం ఓట్లు	10 గంటలకు	12 గంటలకు	2 గంటలకు	పోలింగ్ ముగిసే సమయానికి
యాదాద్రి	984	159 (16.16)	478 (48.58)	821 (83.43)	950 (96.54)
సూర్యాపేట	2664	391 (14.68)	1213 (45.53)	1988 (74.62)	2530 (94.97)
నల్లగొండ	4683	951 (20.31)	2598 (55.48)	3775 (80.61)	4433 (94.66)
మొత్తం	8331	1501 (18.01)	4289 (51.50)	6584 (79.03)	7913 (94.98)

ఓట్ల కోసం ప్రతినిధుల తాపత్రయం

పోలింగ్ కేంద్రాలకు సమీపంలో పోల్‌చిట్టీలు అందజేసిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అభ్యర్థులకు మద్దతు ఇచ్చిన ప్రతినిధులు, రాజకీయ పార్టీల కార్యకర్తలు చివరి నిమిషం వరకు వారి అభ్యర్థికి ఓట్లేయాలని కోరుతూ ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ప్రత్యేకంగా శిబిరాల వద్ద పోల్‌చీటీలు అందిస్తూ వారి అభ్యర్థికి ఓటేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మధ్యాహ్నం తర్వాత ఓటేయని వారిని గుర్తించి సంఘాల నాయకులు ఫోన్లు చేసి, వాహనాలు పంపి వారిని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. మొత్తంగా చివరి నిమిషం వరకు ఓట్ల కోసం సంఘాల నాయకులు, అభ్యర్థుల తరుపు ప్రతినిధులు తాపత్రయపడ్డారు.



ఓటు అభ్యర్థిస్తున్న ఓ సంఘం నాయకులు



2019లో పోలింగ్ ఇలా..



నల్లగొండ, వరంగల్, ఖమ్మం, శాసన మండలి ఉపాధ్యాయ నియోజకవర్గానికి 2019లో జరిగిన ఎన్నికలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 89.25శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 20,888 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 18,886 మంది(89.25 శాతం) ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యాపేట జిల్లాలోని 22 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2183 ఓట్లు ఉండగా 2016 ఓట్లు పోలయ్యాయి. ఓటింగ్ 92.35శాతం నమోదైంది. యాదాద్రి జిల్లాలో 17మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 1320మంది ఓటర్లకు 1223 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 92.65 శాతం పోలింగ్ నమోదైంది.

	2025లో..			2019లో..		
జిల్లా	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
నల్లగొండ	4683	4433	94.66	3859	3583	92.85
సూర్యాపేట	2664	2530	94.97	2183	2016	92.35
యాదాద్రి	984	950	96.54	1320	1223	92.65
సిద్దిపేట	166	156	93.98	163	142	87.11
జనగామ	1002	945	94.31	853	768	90.06
హనుమకొండ	5215	4780	91.66	4315	3838	88.95
వరంగల్	2352	2214	94.13	805	697	86.63
మహబూబాబాద్	1663	1571	94.47	1087	957	88.04
జె.భూపాలపల్లి	329	308	93.62	162	136	83.25
ములుగు	628	583	92.83	464	414	89.22
భద్రాద్రి	2022	1858	91.94	2043	1797	87.96
ఖమ్మం	4089	3804	93.03	3634	3315	91.22
మొత్తం	25,797	24,133	93.55	20,888	18,886	89.25

బ్రహ్మోత్సవం చూతము రారండి



» బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన లక్ష్మీనృసింహుడి క్షేత్రం
» రేపటి నుంచి ఉత్సవాలు ఆరంభం
» 11 రోజులపాటు నిర్వహణ

కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం.. మహిమాన్విత పంచ నారసింహ క్షేత్రం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. లక్ష్మీసమేత నృసింహుడి బ్రహ్మోత్సవాలు చూసేందుకు రారండి అంటూ దేవస్థానం అతిరథ మహారథులు, భక్తులకు పిలుపునిచ్చింది. లోకకల్యాణం.. విశ్వశాంతి కోసం ముక్కోటి దేవతలు ఆహుతులుగా అంగరంగ వైభవంగా 11రోజుల పాటు నిర్విఘ్నంగా జరిగే లక్ష్మీనరసింహుల తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు మార్చి 1వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. గతంలో మాదిరిగానే సుమారు రూ.3.15 కోట్ల అంచనా వ్యయంతో ఈ బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నట్లు దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఏ.భాస్కర్‌రావు తెలిపారు.

•7లో..

దారం ఎక్కని సూదులు!

» రెడీమేడ్ ఫ్యాషన్‌తో కుదేలవుతున్న 'టైలర్లు'
» పల్లెల్లో ఆగిన కుట్టు మిషన్ల 'సప్పుళ్లు' » నేడు టైలర్స్ డే



•6లో..

ఈయన పేరు సూరేపల్లి నరేందర్. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామం. 35 ఏళ్లుగా కులవృత్తి టైలరింగ్ చేస్తున్నాడు. పొట్ట..బట్టకు తప్ప పెద్దగా సంపాదించింది ఏమీలేదు. ఐనా మరో పని చేయలేక ఈ వృత్తిలోనే కొనసాగుతున్నాడు. ఆయనకు ఓ కుమారుడు, కుమార్తె ఉండగా కుమార్తె వివాహం చేశాడు. నానాటికీ ఉపాధి గగనమవుతున్న ఈ వృత్తితో జీవితం గడవడం కష్టంగా మారిన నేపథ్యంలో కుమారుడిని టైలరింగ్ వృత్తిలోకి రానివ్వలేదు. ప్రస్తుతం అతడి కుమారుడు కులవృత్తికి బదులుగా ఫొటో స్టూడియో పెట్టుకుని ఈవెంట్‌లు చేస్తున్నాడు. కాగా నరేందర్ వయసు మీదపడటంతో పాటు కొత్త డ్రెస్‌లు కుట్టించుకునే వారి సంఖ్య తగ్గడంతో ఉపాధి తగ్గి రోజుకు రూ.300లు మించి సంపాదించడం లేదు. ● ఆంధ్రజ్యోతి, నార్కట్‌పల్లి

చూడముచ్చటగా తెప్పోత్సవం



నల్లగొండ కల్చరల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యో తి): మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా గురువారం నల్లగొండ పరిధి పానగల్‌లోని ఛాయా సోమేశ్వరాయలయంలో సాయంత్రం తెప్పోత్సవం చూడముచ్చటగా సాగింది. అర్చకులు ఉదయ్ కుమార్, అజయ్ కుమార్, మల్లయ్య చారిలు ఈ వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలకరించిన పడవలో స్వామి వారిని ఆశీనులను చేసి కోనేరులో విహరింపజేశారు. తెల్లవారుజామున అగ్నిగుండాల మహోత్సవాన్ని జరిపారు. భక్తులు స్వామి వారి పల్లకిని ఎత్తుకొని అగ్నిగుండాలు దాటారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ఈవో బాలకృష్ణ, నిర్వాహకులు గుండెబోయిన యాదయ్య, పల్‌రెడ్డి రవీందర్ రెడ్డి, బుర్రి రజితయాదయ్య, కొడిదెల ఎల్ల య్య, ఆలకుంట్ల మోహన్‌బాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పచ్చల సోమేశ్వరాలయంలో ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు నవీన్‌శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, సాయంత్రం స్వామి వారి ప్రభ సేవ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

జాతీయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ...

అసెంబ్లీలో తీర్మానం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): జాతీయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం నల్లగొండ పట్టణంలోని మగ్దుమ్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. అందుకు నిరసనగా దేశవ్యాప్తంగా చట్టాలను వెనక్కి తీసుకోవాలని 13 నెలలపాటు ఢిల్లీ సరిహద్దులను మూసివేసి పోరాడిన ఫలితంగా, ప్రధాని దేశ చట్టాలను వెనక్కు తీసుకున్నారన్నారు. ఆ చట్టాలను మళ్లీ ప్రవేశ పెట్టేందుకు జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం ముసాయిదాలో పేర్కొనడం సరికాదన్నారు. ఈ విధానాన్ని ఉపసంహరించుకునే విధంగా దేశవ్యాప్తంగా రైతాంగం రెండోదశ ఉద్యమానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా కేరళ, పంజాబ్‌లో అసెంబ్లీలో తీర్మానాలు చెయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మార్చి 1 నుంచి 5 వరకు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మిర్చి పంటకు ధర దారుణంగా పడిపోయిందని, కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర రూ.11,600 నిర్ణయించిందని, ఇది కేవలం కంటితుడుపు చర్య మాత్రమేనన్నారు. ఒక ఎకరానికి మిర్చి పెట్టుబడి దాదాపు రెండు లక్షలకు పైన ఖర్చు అవుతుంటే, అందుకు మద్దతు ధర కేవలం రూ.11,600 అయితే రైతులకు ఏవిధంగా మిగులుతుందన్నారు. ఈ ఏడాది మిర్చి పంటపై కేంద్రానికి రూ.00 కోట్ల ఆదాయం వస్తుంటే, పండించిన రైతులేమో ఆత్మహత్యలు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ, రైతు భరోసా పూర్తి అమలు కాలేదని, అమలుకోసం రైతులు ఎదురుస్తున్నారన్నారు. పంటల సీజన్‌లో రైతులకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఉజ్జిని యాదగిరిరావు, ఎండీ మోహినుద్దీన్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి గురజ రామచంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు దేప సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

● కౌంటింగ్‌కు ఏర్పాట్లు



ఎమ్మెల్సీ పోలింగ్ ముగియగానే ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులను గురువారం రాత్రి నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్టేవేర్ హౌసింగ్ గోదాముకు తరలించారు. ఇక్కడే కౌంటింగ్ నిర్వహించనుండగా, ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ గురువారం రాత్రి పరిశీలించారు.

పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి



స్పెషల్‌డ్రైవ్‌లో భాగంగా పట్టణంలో పర్యటిస్తున్న కమిషనర్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): పన్నులు చెల్లించి పటణాభివృద్ధికి సహకరించాలని మునిసిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ అన్నారు. ట్యాక్స్ కలెక్షన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా గురువారం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి, ఆస్తి, వ్యాపార (ట్రేడ్ లైసెన్స్) ఫీజులను సకాలంలో చెల్లించి అపరాధ రుసుము నుంచి ఉపశమనం పొందాలన్నారు. మొండి బకాయిదారులుకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మార్చి మాసంలో టార్గెట్ పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ రెవిన్యూ ఉద్యోగులు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ సభ్యుని రాక నేడు

బీసీ కమిషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు తిరుమలగిరి సురేందర్ శుక్రవారం పట్టణానికి రానున్నట్లు మునిసిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ తెలిపారు. కులగణన, సమగ్ర కుటుంబ సర్వే తదితర అంశాలపై కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఆయనతో పాటు బీసీ సంక్షేమ శాఖాధికారి ఎస్తేరు తదితరులు సమావేశంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

డిండిలో హరీ్‌షరావుకు ఘనస్వాగతం



హరీ్‌షరావుకు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

డిండి, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఇన్‌లెట్‌లో జరిగిన ప్రమాదాన్ని పరిశీలించేందుకు దోమలపెంటకు హైదరాబాద్ నుంచి దోమలపెంటకు బయలుదేరిన మాజీ మంత్రి హరీ్‌షరావుకు డిండి మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో మాజీ మంత్రి జగదీ్‌షరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, గొంగిడి సునీత, బొల్లం మల్లయ్యయాదవ్, నాయకులు బీల్యానాయక్, కిషన్‌నాయక్, రాజినేని వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, గిరమోని శ్రీను, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, గుర్రం సురేష్, పున్నం లింగమయ్య, రషీద్, బాషిద్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న జిందేషా ఉర్సు ఉత్సవాలు

చింతపల్లి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల గ్రామశివారులోని మదార్ సాహెబ్ దర్గాలో ఉత్సవాలు గురువారం కొనసాగాయి. భక్తులు దర్గా వద్దకు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరి భవానీపవన్‌కుమార్, దర్గా కమిటీ నిర్వాహకులు ఎండీ.అక్బర్, బాబర్, జాబేర్, షకుర్, నూరు జంగయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

'ప్రసాదాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలి'

అడవిదేవులపల్లి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి సందర్భంగా మండలంలోని సత్రశాల ఆలయ ప్రాంగణంలో లడ్డూ విక్రయాలు చేపట్టిన అన్యమతస్థులపై అధికారులు చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి సత్యనారాయణ అన్నారు. మండలకేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహా శివరాత్రి సందర్భంగా సత్రశాలలో లడ్డూ విక్రయకేంద్రాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఎవరితోనే తయారు చేయించి ఆలయంలో పాదరక్షలు ధరించి లడ్డూలను విక్రయించారని ఆయన ఆరోపించారు. అభిషేకం చేయకుండా లడ్డూలు విక్రయించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని అన్నారు. కార్యక్రమంలో మామిడి సత్యనారాయణ, పోలా యాదయ్య, వాంకుడోతు కిషన్‌నాయక్, క్రాంతికుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా మల్లప్పాయ స్వామి కల్యాణం



మల్లప్పాయ స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న భక్తులు

తిరుమలగిరి(సాగర్), ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజవరం గ్రామ సమీపంలో స్వయంభూగా వెలసిన మల్లప్పాయ స్వామి కల్యాణ మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి రోజు రాత్రి రాజవరం గ్రామం నుంచి అందంగా అలంకరించిన ప్రభలను గ్రామంలో ఊరేగించారు. గురువారం ఉదయం 6 గంటలకు స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, ఆలయ నిర్వాహకులు బొల్లెపల్లి రమణరాజు ప్రారంభించారు.

ఎన్నికల హామీలను అమలుచేయాలి



చింతపల్లిలో విలేకరులతో మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు నర్సింహారెడ్డి

చింతపల్లి, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి నూకల నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. చింతపల్లిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని క్షేత్రస్థాయిలో గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో పన్ను సడలింపు ద్వారా ప్రతి ఉపాధ్యాయుడికి రూ.25 నుంచి రూ.40 వేల మేర పన్ను మినహాయింపు లభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఒక్క డీఏ కూడా పెండింగ్ లేకుండా చేసిందని, రాష్ట్రప్రభుత్వం ఉద్యోగులకు డీఏ పెండింగ్‌లో ఉంచిందని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల నేపథ్యంలో సీపీఎస్ రద్దు హామీని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. సమావేశంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేతావత్ లాలునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, పార్టీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, నాయకులు శివర్ల రమేష్ యాదవ్, కుక్కడపు రామకృష్ణ, ధరణిపతి రమణారావు, కుంభం శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు మహేష్ గౌడ్, బాల్‌జంగయ్య, మురళి, క్రాంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పెంపు

శాలిగౌరారం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలం వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల దరఖాస్తు గడువును మార్చి 10వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ తెలిపారు. 6వ తరగతికి 100 సీట్లు, ఇతర తరగతులకు ఖాళీగా ఉన్న సీట్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

డిజిటల్ విద్య మిథ్య

▸ దృశ్యం కనపడదు..శ్రవణం వినపడదు

▸ దృశ్య శ్రవణోపకరణాలతో జరగని విద్యాబోధన



తరగతి గదిలో నిరుపయోగంగా ఉన్న డిజిటల్ టీవీ

డిండి, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం డిజిటల్ టీవీల ద్వారా బోధనను అందుబాటులోకి తీసుకువచ్చింది. దృశ్య శ్రవణ బోధనోపకరణాల ద్వారా ఉపాధ్యాయుడు బోధించే పాఠ్యాంశంలోని విషయాన్ని ప్రత్యక్షంగా చూపిస్తారు. దీంతో విద్యార్థి ప్రత్యక్ష అనుభూతి పొందడంతో అభ్యసన వేగవంతం అవుతుంది. నేర్చుకున్న జ్ఞానం స్థిరంగా ఉంటుంది. ఈ అభ్యాసన లక్ష్యాలు విద్యార్థి సాధించేందుకు డిజిటల్ టీవీల ద్వారా విద్యా బోధన ఉపయుక్తంగా ఉంటుంది. ప్రభుత్వం ఈ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఉన్నత పాఠశాలకు మూడు డిజిటల్ టీవీలను అందజేసింది. కానీ సంవత్సరం గడిచినా కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు టీవీలలో దృశ్యం కనపడలేదు - శ్రవణం వినపడలేదు.

దృశ్య శ్రవణ బోధనోపకరణాల ద్వారా విద్యా బోధనంతా మిథ్య గానే మారింది. ప్రభుత్వం మండలంలోని 10 ఉన్నత పాఠశాలలకు డిజిటల్ టీవీలను 2024 మే నెలలో అందజేసింది. 2024-25 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఈ డిజిటల్ తరగతులు అందుబాటులోకి రావాల్సి ఉంది. కానీ డిండి, టి.గౌరారం పాఠశాలలతో పాటు మరికొన్ని పాఠశాలలు టీవీలను బిగించి విద్యార్థులకు అందుబాటులోకి తేలేదు. మోడల్‌స్కూల్‌తో పాటు కొన్ని ఇతర పాఠశాలల్లో టీవీలు పనిచేయడంలేదు. కలెక్టర్‌తో పాటు రాష్ట్ర, జిల్లా ఇన్‌చార్జిల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఫలితంలేకుండా పోయిందని ఓ ప్రధానోపాధ్యాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. టీవీలు, గ్రీన్‌బోర్డు ఏర్పాటు చేయకపోవడంతో ఈ విద్యాసంవత్సరం డిజిటల్ పాఠశాలు 10వ తరగతి విద్యార్థులు కోల్పోయారు. ప్రభుత్వ లక్ష్యం బాగున్నా జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్యం వహిస్తోందన్న విమర్శలు ఉన్నాయి.

ఏడాదైనా డిజిటల్ తరగతులు లేవు



డిజిటల్ తరగతులు ఎన్నడూ కూడా జరగలేదు. మేము ఈ సంవత్సరం డిజిటల్ తరగతులు కోల్పోయాం. బ్లాక్ బోర్డుకు మానిటర్ బిగించారు. కానీ టీవీలో దృశ్యాలు ఎప్పుడు కూడా కనిపించలేదు.

\- మేఘన, 10వ తరగతి, విద్యార్థిని

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

దేవరకొండ, ఫిబ్రవరి 28(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఇళ్ల ఎదుట, దేవాలయాల ప్రాంగణంలో మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని శివనందస్వామి అన్నారు. పట్టణ శివారులోని మార్కండేయస్వామి దేవాలయాన్ని గురువారం ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు వనం జగదీశ్వర్, పున్న వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, నర్సింహ పాల్గొన్నారు.

జీఎడవల్లిలో రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

కనగల్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జీఎడవల్లి గ్రామంలో శనివారం హైదరాబాద్ నానక్‌రాంగూడ శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యుడు నేలంటి రవి తెలిపారు. నేలంటి కోటయ్య జ్ఞాపకార్థం నిర్వహించే కంటి వైద్యశిబిరానికి కంటి సమస్యలు ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్యశిబిరానికి హాజరయ్యేవారు ఆధార్‌కార్డు జీరాక్స్ కాపీని తీసుకొని సూచించారు.

మూడు స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయం

మర్రిగూడ, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు గెలవడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. ఆయన వెంట ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, నాయకులు శ్రీనివాసరావు, రాజేందర్‌నాయక్, రవీందర్‌రావు, రమణ ఉన్నారు.

అడవిదేవులపల్లి, నేరేడుగొమ్ములో శతశాతం చందంపేటలో అత్యల్పం

● ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

మిర్యాలగూడ, హాలియా, దేవరకొండ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ డివిజన్‌లో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. డివిజన్‌లో మొత్తం ఓటర్లు 1314 మంది కాగా 11 కేంద్రాల్లో 1248 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 94.98 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో అడవిదేవులపల్లి, నేరేడుగొమ్ము మండలాల్లో నూరు శాతం ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. చందంపేటలో అత్యల్పంగా ఓటింగ్ శాతం 66.67 నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఉదయం 8నుంచి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటలకు ముగిసింది. పోలింగ్ ముగిశాక బాక్సులను పోలీస్ బందోబస్తు మధ్య నల్లగొండ స్ట్రాంగ్ రూంకు తరలించినట్లు డివిజన్ అధికారులు పేర్కొన్నారు.

● మిర్యాలగూడ పట్టణంలో బకల్వాడీ హైస్కూల్, గర్ల్స్ హైస్కూళ్లలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 9 మండలాల్లో ఒక్కో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి ఎన్నికల ఓటింగ్ ప్రక్రియను అధికారులు సజావుగా నిర్వహించారు. అడవిదేవులపల్లి మండలంలో 8 మంది ఓటర్లకు 7 గురు పోలింగ్ సిబ్బంది, 5 గురు పోలీస్ సిబ్బంది మొత్తం 12 మంది ఎన్నికల విధులు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల వరకే ఇక్కడ 100 శాతం పోలింగ్ నమోదైనప్పటికీ సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రంలోనే ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల వారీగా పోలైన ఓట్ల వివరాలు

మిర్యాలగూడ బకల్వాడీ హైస్కూల్‌లో మొత్తం 456 మంది ఉపాధ్యాయులకు 439 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిర్యాలగూడ గర్ల్స్ హైస్కూల్‌లో మొత్తం 355 మందికి 336, దామరచర్లలో 56 మందికి 54, అడవిదేవులపల్లి 8 మందికి 8, నిడమనూరు 49 మంది ఉపాధ్యాయులకు 47మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. త్రిపురారం మండలంలో 77 మంది ఉపాధ్యాయులు ఉండగా 75, అనుములలో 91 మందికి 86, తిరుమలగిరి సాగర్ మండలంలో 42 మందికి 39, వేములపల్లిలో 45 మందికి 40, మాడ్గులపల్లిలో 32 మందికి 30, పెద్దవూర మండలంలో 103 మందికి 94, గుర్రంపోడులో 26 మంది ఉపాధ్యాయులకుగాను 25 మంది టీచర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



వేములపల్లి: పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్



దేవరకొండ: పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డీవో రమణారెడ్డి, తహసీల్దార్ సంతోష్‌కిరణ్

● వేములపల్లి మండలంలో నిర్వహించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మండలంలో 35 మంది పురుష ఉపాధ్యాయులు 10 మంది మహిళా ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు కాగా వారిలో 31 మంది పురుషులు, 9మంది మహిళా ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వేములపల్లి పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు, ఆర్ఐలు మహేందర్, స్పందన పాల్గొన్నారు.

దేవరకొండ డివిజన్‌లో 93.70శాతం

దేవరకొండ డివిజన్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు ఆర్డీవో రమణారెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో 556 ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 521 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. డివిజన్‌లోని దేవరకొండ, చందంపేట, నేరేడుగొమ్ము, డిండి పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి ఎన్నికల సరళి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ నర్సింహులు తెలిపారు.

● నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలో 388మంది ఉపాధ్యాయులు ఓట్లు కలిగి ఉండగా వారిలో 366 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో పురుషులు 252 మంది, మహిళలు 114మంది ఓటు హక్కును వినియోగించుకోగా మొత్తంగా 94.32 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెద్దవూర మండలానికి చెందిన 191 పోలింగ్‌స్టేషన్‌ను నాగార్జునసాగర్‌లోని విజయపురిలో ఏర్పాటు చేశారు. ఇక్కడ 103 ఓట్లకు గాను వాస్తవంగా 100 ఓట్లు మాత్రమే ఉన్నాయి. 3 ఓట్లు డబుల్ పేర్లు నమోదైనట్లు అధికారులు గుర్తించారు. అదేవిధంగా అనుముల మండలంలో కూడా 92 పేర్లు నమోదు ఉండగా అందులో కూడా 1 పేరు డబుల్‌గా నమోదైనట్లు ముందుగానే గుర్తించారు. పీఆర్‌టీయూ, యూటీఎఫ్, ఆపస్, పూల రవీందర్ తరుపున ఉపాధ్యాయుల సంఘాలు టెంట్లు ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయుల ఓటర్లకు ఫోన్లు చేస్తూ అధికశాతం ఓటింగ్ నమోదుకు దోహదపడ్డారు.

● కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 193వ పోలింగ్ బూత్‌లో ఉపాధ్యాయులు తమ ఓట్లను వినియోగించుకున్నారు. మొత్తం 83 ఓట్లకు గాను 49 మంది పురుషులు, 31 మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ అన్వర్ హుస్సేన్ తెలిపారు.

● నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా జరిగింది. మొత్తం 100మంది ఓట్లు ఉండగా అందులో 94 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

● తిరుమలగిరి(సాగర్) మండలంలో మొత్తం 41 మంది ఉపాధ్యాయులకు ఓటు హక్కు ఉండగా అందులో 39మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను సీఐ బీసన్న, ఎస్ఐ వీరశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో బందోబస్తు నడుమ తీసుకెళ్లారు.

● మాడ్గులపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ పరిశీలించారు. మండలంలో మొత్తం 32 మంది ఓటర్లు ఉండగా 30మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

● గుర్రంపోడు మండలంలో మొత్తం 26మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా, వారిలో 18 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. పురుషులు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకోగా, మహిళలు ఒక్కరు మినహా ఏడుగురు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

● పెద్దఅడిశర్లపల్లి మండలంలో జడ్పీ హైస్కూల్, గుడిపల్లి మండలంలో జడ్పీ హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పీఏపల్లి మండలంలో 35 మంది ఉండగా 32 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. గుడిపల్లి మండలంలో 11 మంది ఓటర్లు ఉండగా మధ్యాహ్నం వరకే 11 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.



తిరుమలగిరి (సాగర్): పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను తరలిస్తున్న సీఐ బీసన్న, ఎస్ఐ వీరశేఖర్

వైభవంగా శివపార్వతుల కల్యాణం

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

మహాశివరాత్రిని పురస్కరించుకొని డివిజన్‌లోని పలు మండలాల్లో గురువారం శివపార్వతుల కల్యాణాన్ని గురువారం కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. రాత్రి 12 గంటలకు లింగోద్భవం కాలంలో స్వామి వారికి పరమాన్నంతో అభిషేకాలు చేశారు.

● నాగార్జునసాగర్ ఫైలాన్ కాలనీలో కొలువైన వాయులింగేశ్వరాలయంలో లింగోద్భవ కాలంలో ఉప్పల శ్రీపాదశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. విశ్రాంత జెన్‌కో సీఈ బత్తుల రామయ్యను సన్మానించారు. కార్యక్రమంలో బత్తుల నాగారాజు, వేముల శ్రీకాంత్, బండారు రామాంజనేయులు, బండారు శ్రీనివాస్, బండారు కృష్ణ, బత్తుల నాగభాస్కర్, రాంసాయి తదితరులు పాల్గొన్నారు.

● వేములపల్లి మండల కేంద్రంలోని శంభులింగేశ్వరస్వామి ఆలయంలో ఉదయం అగ్నిగుండాల ప్రవేశం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఉగ్రదండి హరిప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో భక్తులు శివనామస్మరణ చేస్తూ దేవుడిని మోస్తూ అగ్నిగుండాల ప్రవేశం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పబ్బతి కరుణాకర్, సాదు నరేందర్, కృష్ణమూర్తి, రేగట్టె రవీందర్‌రెడ్డి, పబ్బతి భాస్కర్, రవి, రేపాల ఆనంద్, శంకరాచారి, చిన్నాచారి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

● నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామంలో పార్వతీరామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సుంకి మల్లప్ప, అర్చకులు గుదె అనంతరామశర్మ, ప్రసాదశర్మ పర్యవేక్షణలో ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. బుసిరెడ్డి ఫౌండేషన్ సౌజన్యంతో భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు చివరిరోజు చక్రతీర్థం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కార్యక్రమంలో వల్లభ‌రెడ్డి, అంకతి సత్యం, నందికొండ మట్టారెడ్డి, శివమారయ్య, ఆలంపల్లి మైసయ్య, వెంకటరమణ, బాస్కారి నారాయణ, కంచి పాపయ్య, గంగాధర్, శెట్టి వీరేశం, లింగప్ప, సైదులు, యాదగిరి, శివలింగం, శ్రీను పాల్గొన్నారు.

● చింతపల్లి మండలంలోని నెల్వలపల్లిలో మల్లికార్జునస్వామి వార్షికోత్సవాలను పురస్కరించుకొని కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పురోహితుడు గొట్టిముక్కుల నరసింహాశర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ సర్పంచ్ గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రణవ్ గ్రూప్ చైర్మన్ బూరుగు రవికుమార్, పెద్ద జంగయ్య పాల్గొన్నారు.

● అనుముల మండలం పేరూరు గ్రామంలోని స్వయంభూ సోమేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం పూజారులు రామలింగేశ్వరశర్మ, ఆలయ పూజారి గంగాపురం రాకేష్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, రామకృష్ణారెడ్డి, బుసిరెడ్డి పాండురంగారెడ్డి, సీఐ ఆంజనేయులు, యడవల్లి దిలీ‌ప్‌రెడ్డి, యడవల్లి రాంబాబు, కొండూరు శోభన్‌బాబు, శ్రీనివా‌స్‌గౌడ్, ఈవో వెంకట్‌నారాయణ, ధర్మకర్తలు శ్రీనయ్య, నర్సింహ, సునీత తదితరులు పాల్గొన్నారు.

● మిర్యాలగూడ పట్టణంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. అన్నదానం మహాదానమని అన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ప్రముఖ రైస్‌మిల్లర్ ఎస్. వెంకటేశ్వర్లు- అనురాధ దంపతులను అభినందించారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ తిరునగరు భార్గవ్, నాయకులు శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లి: స్వామివారితో కలిసి అగ్నిగుండాల ప్రవేశం చేస్తున్న భక్తులు



మిర్యాలగూడ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్



హాలియా: పేరూరులో స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు